RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 84 మంగళవారం, ఏప్రిల్ 30, 2024 పేజీలు : 4

### సరిహద్దుల్లో 'చెక్' పోస్టులు... 104 కోట్ల విలువైన నగదు, బంగారం పట్టివేత

హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో భారీగా నగదు, మద్యం, డ్రగ్స్ పట్టుబడుతున్నాయి. మార్చి 16 నుంచి ఏప్రిల్ 28 వరకు రూ. 104.18 కోట్లను తనిఖీ బృందాలు స్వాధీనం చేసుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 477 ఎఫ్ఎస్టీ, 464 ఎస్ఎస్టీ బృందాలు 89 సరిహద్దు చెక్పోస్టుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్, ఉచితాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో రూ. 63.18 కోట్ల నగదు ఇప్పటికే దొరకడం కలకలం సృష్టిస్తున్నది. ఇక రూ. 5.38 కోట్ల విలువైన మద్యం, రూ. 7.12 కోట్ల విలువైన డ్రగ్స్, రూ. 21.34 కోట్ల విలువైన ఆభరణాలు, రూ. 6.91 కోట్ల విలువైన ఇతర వస్తువులును స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7,174 లైసెన్స్ ఆయుధాలను పోలీసులకు డిపాజిట్ చేశారు.

## నీళ్లు ఇవ్వని మోదీని...

# సాగనంపాల్సిందే



**గుర్మిట్కల్:** ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారని, 1972లో మొదటిసారిగా మీరు ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.. కర్ణాటకలోని గుర్మిట్కల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని, మీరు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమని, తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామన్నారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని, నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారన్నారు అంతేకాకుండా..'40కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదు.




న్యూఢిల్లీ: కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వీడియో కేసులో మే 1న హాజరు కావాలంటూ ఢిల్లీ పోలీసులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమన్లు జారీ చేశారు. విచారణకు తన ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా తీసుకురావాలని పోలీసులు కోరినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో ముస్లింలకు రిజర్వేషన్లను తొలగిస్తామని అమిత్ షా అన్నట్లున్న ఓ డాక్టర్డ్(మార్పు చేసిన) వీడియోపై ఫిర్యాదు అందింది.

దానిపైనే సిఎం రేవంత్ రెడ్డి కి ఈ సమన్లు జారీ చేశారు. గత ఏడాది నవంబర్‌లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, షా మరియు అనేక ఇతర బిజెపి నాయకులు పార్టీ మత ఆధారిత రిజర్వేషన్‌లకు వ్యతిరేకమని, 4 శాతం ముస్లిం రిజర్వేషన్‌లు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.

## ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు




**గుంటూరు:** గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు, పుస్తక ఆవిష్కరణ అత్యంత ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో భాగమైన నృత్య విభాగం, ఒక ముఖ్యమైన పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని సగర్వంగా నిర్వహించింది. "కరణాలు - ది యూనిట్స్ ఆఫ్ డ్యాన్స్" అనే పుస్తకాన్ని రచించారు. డా. శృతకీర్తి హెచ్ ఓడీ నృత్య విభాగం. వైస్ ఛాన్సలర్ అయిన ఆంగ్ల సాహిత్య మహా పండితులు పట్టేటి రాజశేఖర్ ఈ గ్రంథాన్ని విడుదల చేసారు. ప్రముఖ సంస్కృత భాషా పండితులు, రెక్టార్ వర ప్రసాద్ మూర్తి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, బౌద్ధ అధ్యయనాల విభాగాధిపతి ఉదయ్ కుమార్‌తో సహా ఇతర ప్రముఖ విద్యావేత్తలకు మొదటి కాపీలను అధికారికంగా అందజేశారు. ఈ ప్రయత్నాన్ని వైస్ ఛాన్సలర్ మెచ్చుకున్నారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని డిపార్ట్‌మెంట్‌ని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం సాంస్కృతిక వైశిష్ట్యానికి ఉదాహరణగా నిలిచిందన్నారు.

## మన సమస్యలపై మాట్లాడని...

# ఈ దద్దమ్మలు మనకెందుకు

**ఖమ్మం :** ఖమ్మం రోడ్ షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై విమర్శల వర్షం కురిపించారు. గోదావరి నీటిని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఎత్తుకపోతనని ప్రధాని మోదీ చెప్తుంటే తెలంగాణ బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు తెరవడం లేదని నిలదీశారు. మన సమస్యలపై మాట్లాడని ఈ దద్దమ్మలు మనకెందుకు అని మండిపడ్డారు. ఖమ్మం రోడ్ షోలో ఆయన మాట్లాడారు.




'బీజేపీ నుంచి ఇక్కడ ఒక కేంద్ర మంత్రి ఉన్నడు. ముగ్గురు ఎంపీలు ఉన్నరు. బీజేపీ పార్టీ ఉంది. ప్రధాని నరేంద్రమోదీ క్లియర్‌గా ఒక మాట చెప్తున్నడు. గోదావరి నదిని నేను ఎత్తుకుని పోతా.. తమిళనాడుకు, కర్ణాటకకు ఇస్త అంటున్నడు. అంత మాట అంటుంటే ఒక్కడన్న మాట్లాడుతున్నడా..? కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతున్నడా..? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నడా..? మరె మన హక్కుల గురించి, మన సమస్యల గురించి మాట్లాడని ఈ దద్దమ్మలు మనకు ఎందుకు..?' అని కేసీఆర్ ప్రశ్నించారు. 'మనకు ఉన్న ఒకే ఒక్క ఆశ గోదావరి. ఖమ్మం జిల్లాలో గత 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఎవరూ ఆలోచన చేయలే. కృష్ణా నదిలో నీళ్లు తగ్గినప్పుడల్లా మన పంటలు ఎండిపోతున్నయ్. ఖమ్మం జిల్లా ఇబ్బందులు శాశ్వతంగా తీరాలని బ్రహ్మాండంగా దుమ్ముగూడెం ప్రాంతంలో సీతారామా ప్రాజెక్టును కడుతున్నం. 37 టీఎంసీల ప్రాజెక్టు అది. అది పూర్తయితే ఖమ్మం జిల్లాలో ఒక ఇంచుకు లోటు లేకుండా వ్యవసాయానికి నీళ్లు వచ్చే ప్రాజెక్టు అది. అట్లాంటిది పైన ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టు కట్టి నేను కర్ణాటకకు, తమిళనాడుకు నీళ్లు తీసుకుపోతనంటే ఎందుకు వీళ్లు మాట్లాడుతలేరు..? ఇయ్యాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నోరు తెరువడం లేదు' అని కేసీఆర్ నిలదీశారు.


## మెదడు తక్కువ కేంద్ర మంత్రి తెలంగాణ ప్రజలను నూకలు తినమన్నడు : కేసీఆర్

ఖమ్మం లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర్ రావుకు ఆశ ఎక్కువని, నా రాష్ట్రం బాగుపడాలె.. నా జిల్లా బాగుపడాలె.. అని ఆయన ఆరాటపడుతుంటడని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ ఖమ్మం పట్టణంలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఎండలు మండుతున్నా జనం తన రోడ్‌షోకు తరలిరావడంపై సంతోషం వ్యక్తంచేశారు. 'ఈ రోజు 42, 43 డిగ్రీల ఎండ ఉన్నా లెక్కచేయకుండా విశేషంగా తరలి వచ్చిన నా అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్లకు నమస్కారం. నామా నాగేశ్వర్‌రావుకు ఆశ ఎక్కువ. నా రాష్ట్రం బాగుపడాలె, నా జిల్లా బాగుపడాలె అని ఆయన కొంచెం ఆరాటపడుతుంటడు. ఒక దశలో తెలంగాణలో పంటలు పంజాబ్‌ను తలదన్నే స్థాయికి పోయినయ్. మూడున్నర కోట్ల టన్నుల వడ్లు పండించినం. దాంతో కేంద్ర ప్రభుత్వం మేం ధాన్యం కొనం అని మొండికేసింది. నామా నాగేశ్వర్ నాయకత్వంలో మన ఎంపీలు పొయ్యి కేంద్ర మంత్రిని కలిసింద్రు. యాసంగిలో కొంచెం నూక అయితదని, కొనుగోలు చేయాలని అడిగింద్రు. దానికి ఆ మెదడు తక్కువ కేంద్ర మంత్రి మీ తెలంగాణ ప్రజలు నూకలు తినండి అన్నడు' అని కేసీఆర్ విమర్శించారు. ' కేంద్ర మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ మొత్తం తెలంగాణ క్యాబినెట్ పొయ్యి ఢిల్లీలో ధర్నా చేసినం. కానీ ఆ సమయంలో ఒక్క కాంగ్రెస్ ఎంపీగానీ, ఒక్క బీజేపీ ఎంపీగానీ నోరు తెరువలే. పార్లమెంటులో మనం 9 మందిమి ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు కలిపి ఏడుగురు ఉండె. ఏడుగురిలో ఒక్కరు నోరు మెదపలే. వాళ్లకు తెలంగాణ ఓట్లు కావాలె గానీ, తెలంగాణ రైతుల సమస్య పట్టదు. ఇంతకుముందు నామా నాగేశ్వర్ రావు ఇదే మాట చెప్పింద్రు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు నోరు తెరువలేదని ఆవేదన వ్యక్తం చేసిండు. ఆయనకు ఆ బాధ ఉన్నది' అని కేసీఆర్ అన్నారు.

## రిజర్వేషన్లపై అమిత్ షా...

# ఫేక్ వీడియో

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు



న్యూఢిల్లీ: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియో ప్రచారంపై ఢిల్లీ పోలీసుల సీరియస్ గా తీసుకున్నారు. రిజర్వేషన్లపై మాట్లాడిన ఎడిటింగ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బిజెపి నేతలు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. బిజెపి ఫిర్యాదు మేరుకు ఢిల్లీ స్పెసల్ సెల్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. అమిత్ షా పై ఫేక్ వీడియో క్రియేట్ చేసిన వాళ్లను ట్రేస్ చేసే పనిలో పోలీసులు ఉన్నారు. కాంగ్రెస్ నేతలే అమిత్ షా ఫేక్ వీడియోను క్రియేట్ చేశారంటున్న బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

## పిఠాపురంలో అన్నయ్య....

# తమ్ముడి కోసం చిరు ప్రచారం

**పిఠాపురం:** తమ్ముడి కోసం అన్న అండగా నిలువనున్నాడు. రాజకీయాలకు దూరమైన మెగాస్టార్ చిరంజీవి తమ్ముడు పవన్ కల్యాణ్ కోసం ఎన్నికల ప్రచారంలోకి దిగనున్నారు. చిరంజీవితో పాటు మెగా ఫ్యామిలీ సినీ స్టార్లందరూ ప్రచారంలో పాల్గొననున్నారు. చిరంజీవి స్వయంగా వస్తుండటంతో పిఠాపురంలోని జనసైనికులు, కూటమి శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. చిరంజీవి ప్రచారం కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. చిరంజీవి ప్రచారంలో పాల్గొంటే పవన్ కల్యాణ్ కు కలిసి వస్తుందని జనసైనికులు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీ పెట్టిన తర్వాత రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి ఓడి పోయారు. ఈ పార్టీ నుంచి కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యేను గెలిపించుకో గలిగారు. ఆ ఎమ్మెల్యే కూడా జనసేనను వీడి వైఎస్ఆర్ సీపీలో చేరారు. ఈ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పిఠాపురం నియోజక వర్గం నుంచి పవన్ రంగంలోకి దిగారు. ఓటర్లు తనను నమ్మాలని, ఆ నమ్మకాని తాను నిలబెడుతానని చెబుతూ పిఠాపురంలోనే నివాసం ఉండేందుకు నిర్ణయించుకున్నారు. ఇటీవలె గృహ ప్రవేశం కూడా చేశారు. నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వారాహి సభల్లో పాల్గొంటూ, స్థానిక ఓటర్ల సమస్యలపైన దృష్టి పెట్టారు.



## సంపాదకీయం

# మధ్యతరగతీ ఎక్కడికి నీ ప్రయాణం!

పుర్రెకో బుద్ధి-జిహ్వకో రుచి అనేది మనిషి విశిష్టతను చెప్పే ఒక సామెత. అన్ని సంస్కృతుల్లోనూ ఇలాంటి సామెతలు కచ్చితంగా ఉంటాయి. విశిష్టతతో పాటు మనిషికి సాధారణ ప్రవర్తనా ఉంటుంది. సాధారణ ఆలోచనా రీతీ ఉంటుంది. సమాజ మనుగడకు ఇదే కీలకం. సాధారణ ప్రవర్తన లోపిస్తే మనుషుల మధ్య బంధమే ఏర్పడదు. ప్రతి విషయంలోనూ మనుషులు పరస్పరం పొసగని రీతిలో వ్యవహరిస్తే సామాజిక జీవితం సాధ్యంకాదు. కాలక్రమంలో మనుషుల మధ్య విపరీత అంతరాలు ఏర్పడి అసమానతలు తలెత్తిన తర్వాత వర్గాలు, తరగతులుగా మనుషుల స్వభావాలను అంచనా వేయటం మొదలైంది. కార్మికులు, రైతులు, వ్యాపారులు, పెట్టుబడి దారులు, భూస్వాములు, కౌలుదారులు, వ్యవసాయ కూలీలు, మధ్య తరగతి... ఇలా సమాజంలో ఎన్నో సమూహాలు ఉంటాయి. సామాజిక, ఆర్థిక, విద్యా స్థాయిలో కాస్త అటుఇటుగా సమానస్థాయి ఉన్న ప్రజలను భిన్న వర్గాలుగా, తరగతులుగా పరిగణిస్తారు. అన్ని దేశాల్లోలాగే మన సమాజంలోనూ ఈ వర్గాలు ఉన్నా ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్నది మధ్యతరగతి గురించే. మధ్యతరగతి చుట్టూనే రాజకీయాలు తిరుగుతున్నాయి. ఆర్థిక విధానాలు ఎక్కువగా వారిని దృష్టిలో పెట్టుకునే రూపొందు తున్నాయి. వార్తా, వినోద మాధ్యమాల గురీ మధ్యతరగతి పైనే. విదేశీ విలువల అనుకరణలో ముందున్నదీ ఈ తరగతే. కొత్త వస్తువులు, పరికరాల కోసం పరుగులెత్తేది ఈ వర్గమే. సోషల్ మీడియాను విపరీతంగా ఉపయోగించేది వీరే. అంతెందుకు 2014 నుంచి రాజకీయాలను విపరీతంగా ప్రభావితం చేస్తున్నదీ ఈ వర్గమే. ఇన్ని విధాలుగా ప్రాధాన్యం కలిగిన ఈ వర్గం స్వభావం గురించి చాలా పరిశోధనలు జరుగుతున్నాయి. హిందూత్వ ప్రభావానికి బలంగా లోనవుతున్నది ఈ వర్గమే. మత అసహనమూ ఈ వర్గం నుంచే ప్రధానంగా వ్యక్తమవు తోంది. లౌకిక విధానం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగబద్ధపాలన భవిష్యత్తు ప్రధానంగా ఈ వర్గం ప్రవర్తన, ఆలోచనా ధోరణులపైనే ఆధారపడి ఉంటుంది. అటువంటి ఈ వర్గం గురించి సమతూక దృష్టితో పరిశీలనలు చేసిన వారిలో సురీందర్ ఎస్. జోధ్క ఒకరు. అసీం ప్రకాష్‌తో కలిసి రాసిన 'ద ఇండియన్ మిడిల్ క్లాస్' అనే పుస్తకంలో మధ్యతరగతి స్వభావాన్ని లోతుగానే విశ్లేషించారు. ఆర్థికంగా పైకి ఎదగటానికి ఈ వర్గం చేస్తున్న ప్రయత్నాలు, ఆదాయాన్ని ఖర్చుపెడుతున్న తీరు, కొత్త విషయాలకు ఆహ్వానం పలకటం, నాయకత్వ లక్షణాలు, అవకాశాల కోసం దేశం లోపలా వెలుపలా చేసే అన్వేషణలు, పాలనా సంస్కరణల కోసం పట్టుపట్టటం, అవినీతిపై ప్రదర్శించే వైఖరి... ఇలా మధ్యతరగతికి మక్కువైన విషయాలపై చాలామంది రాశారు. ఏ తరగతీ శూన్యం నుంచి ఊడిపడదు. ప్రతిదానికీ నేపథ్యం ఉంటుంది. చరిత్రా ఉంటుంది. వీటిపై దృష్టిపెడితే మధ్యతరగతి అసలు సంగతులూ తెలుస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో మధ్యతరగతి సంఖ్య చాలా ఎక్కువ. మన దగ్గరా దీని సంఖ్య 1990ల తర్వాత బాగా పెరిగింది. ముఖ్యంగా ఆర్థిక సంస్కరణల తర్వాత మధ్యతరగతి విస్తరించింది. పెద్ద యూరపు దేశాల మొత్తం జనాభాని మించి ఇక్కడ మధ్యతరగతి ఉంది. జనాభాలో 30శాతం వరకూ మధ్యతరగతి ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. తాజా లెక్కల ప్రకారం మన జనాభా 144 కోట్లు. ఇందులో 30 శాతం అంటే 48 కోట్లు. ఈ సంఖ్యను చూసి భారత్‌లో మధ్యతరగతి మహాయుగం వచ్చేస్తుందనే వ్యాఖ్యానాలు ఊపందుకున్నాయి. గణాంకాలపై ఏకాభిప్రాయం మనకు చాలా అరుదు. అందుకే మధ్యతరగతి ఇంత ఉందంటే అంగీకరించలేని వాళ్లూ ఉన్నారు. జనాభాలో 10 నుంచి 25 శాతంలోపే ఈ వర్గం సంఖ్య ఉంటుందనే అంచనాలూ ఉన్నాయి. ఎంత ఆదాయం ఉన్న వారిని మధ్యతరగతిగా పరిగణించొచ్చు అన్నదానిపైన కూడా ఏకాభిప్రాయం లేదు. ఏడాదికి రెండు లక్షల నుంచి 12 లక్షల రూపాయల వరకూ ఆదాయం ఉన్న వారిని మధ్య తరగతిగా పరగణించవచ్చనీ ఆర్థిక నిపుణులు సూచించారు. ఆదాయ%-%వ్యయాల ప్రకారం మొత్తంగా ప్రజలను అయిదు విభాగాలుగా విభజించొచ్చు. అట్టడుగున ఉన్న 20 శాతాన్ని నిరుపేదలుగానూ, ఆ తర్వాత ఉన్న 20 శాతాన్ని పేదలుగానూ పరిగణించి పరిశీలన చేసే పద్ధతి ఉంది. మరో 20 శాతాన్ని కింది మధ్యతరగతిగా భావించొచ్చు. ఆ తర్వాతి 20 శాతాన్ని మధ్య ఆదాయ మధ్యతరగతిగా పరిగణించొచ్చు. అందరికంటే పైనున్న 20 శాతాన్ని ఎగువ మధ్యతరగతి-ధనిక వర్గంగా లెక్కించొచ్చు. కేవలం ఆదాయాన్నే తీసుకుని ఈ విభాగాలను పరిశీలించటం వల్ల సామాజిక వాస్తవాలు కనపడవు. ఏ విభాగంలో ఏ కులాల ప్రజలు ఎక్కువగా ఉన్నారు? హరిజనులు, గిరిజనులు, బీసీలు, ఓసీలు ఏ విభాగంలో ఎంతెంత శాతంగా ఉన్నారు? అన్ని కులాలకు మధ్యతరగతిలో చోటు లభించటం వల్ల కుల దృష్టి తగ్గుతోందా? తామంతా ఒకటేనన్న భావన మధ్యతరగతిలో పెరుగుతోందా? సమాన ఆర్థికస్థాయి సామాజిక హెచ్చుతగ్గులను చెరిపేస్తోందా? లేక కుల పక్షపాతం మామూలుగానే కొనసాగుతూ ఆధునిక రంగాల్లో కూడా అది ప్రభావాన్ని చూపిస్తోందా? అన్నవి కీలకమైన ప్రశ్నలు. వీటికి జవాబులు వెతికితేనే వాస్తవ చిత్రం ఎంతో కొంత అర్థం అవుతుంది.

# బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో వరికోతలు.. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు : కేసీఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ చూసినా వరికోతలు ఉండేవని.. ఇవాళ తెలంగాణలో ఎక్కడ చూసినా కరెంటు కోతలేనని.. ఇది జరుగుతున్న చరిత్ర అంటూ కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత మండిపడ్డారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'ఎక్కడికి పోయింది కరెంటు. తొమ్మిది సంవత్సరాలు రెప్పపాటు పోకుండా అందిన కరెంటు ఎక్కడికి పోయింది? కరెంటు కోతలు ఉన్నయా? నేను మహబూబ్‌నగర్‌లో మాజీ శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో రెండుసార్లు కరెంటుపోయింది అని చెప్పిన. నన్ను ఇబ్బందిపెట్టాలని తీసేసారా? వాళ్ల అసమర్థతనా పోయింది.. పోయిందని ట్విట్లర్‌లో పెట్టాను' అని తెలిపారు.

**భట్టి విక్రమార్క కాదు.. వట్టి విక్రమార్కే..**

'నేను పెట్టిన పోస్టును చూసి ఈ జిల్లాలో ఉన్న ఉప ముఖ్యమంత్రి, కరెంటు మంత్రి భట్టి విక్రమార్క.. భట్టి విక్రమార్క కాదు వట్టి విక్రమార్క. ఆయన ఏం స్టేట్‌మెంట్ ఇస్తడు. కేసీఆర్ అబద్ధాలకోరు. అబద్ధం చెప్పుతున్నడని చెప్పిండు. ఇప్పుడు నా దగ్గర ఉన్నది కాగితం. నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో అక్కడ చీఫ్ వార్డెన్ గారు ఓ సర్క్యులర్ జారీ చేశారు. కరెంటు, నీటి కొరత ఉంది హాస్టల్ మూసివేస్తున్నాం.. ఇంటికిపోండని చెప్పి ఇచ్చిండు. దాన్ని నేను మళ్లీ ఇవాళ ట్విట్టర్‌లో పెట్టిన. అయ్యా భట్టి విక్రమార్క ఇది చూడండి. మీ ఘనత ఎంతో ఉందో.. ఎక్కడో మహబూబ్‌నగర్, ఖమ్మం కాదు.. ఉస్మానియా యూనివర్సిటీకే నీళ్లు ఇచ్చే దిక్కులేదని పెట్టిన. ఏం చేశారో తెలుసా? చీఫ్ వార్డెన్ ఎవరైతో ఉన్నరో ఆయనకు నిన్ను ఎందుకు సస్పెండ్ చేయవద్దు అని నోటీస్ ఇచ్చారు. మీరు సస్పెండ్ చేస్తరు కదా? కానీ కోతలు నిజమే కదా? బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఎక్కడ చూసినా వరికోతలు.. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కోతలు. ఇది జరుగుతున్న చరిత్ర' విమర్శలు గుప్పించారు.

**ముఖ్యమంత్రి తోక ముడిచిండు..**

'ఇవాళ ఉన్న ముఖ్యమంత్రి ఏం చెప్పిండు. కేసీఆర్ ఒక లక్ష మాఫీ చేసిండు. మీరు ఉరకండి రూ.2లక్షల రుణం తెచ్చుకోండి. డిసెంబర్ 9నాడు 10.30 గంటలకు మాఫీ చేస్తా అని చెప్పిండు. రుణమాఫీ అయ్యిందా? కాకపోంగ ఏమవుతున్నది. భద్రాద్రి రామయ్యపై ఒట్టు. బాసర సరస్వతిపై ఒట్టు. యాదగిరి నర్సన్నమీద ఒట్టు. ఎన్ని ఒట్లు పెట్టుకుంటవ్ ముఖ్యమంత్రి ? ఎవరు నమ్ముతరు. ఆగస్టు 15లోపలో రుణమాఫీ చేయకపోతే నువ్వు రాజీనామా చేయాలి.. నేను రాజీనామా




ఇస్తున్నా అని రాజీనామా ఇచ్చిండు. కానీ, ముఖ్యమంత్రి పోలేదు. తోకముడిచిండు. అబద్ధాలు మాట్లాడి.. అడ్డగోలు హామీలు ఇచ్చి.. ప్రజలను బురిడీలు కొట్టించి గద్దెకు వచ్చిన ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. రూ.2500 ప్రతి మహిళకు ఇస్తామన్నరు. ఎవరికైనా వచ్చిందా? వచ్చే ఆశ కూడా ఉన్నదా? ఇన్ని అబద్ధాలా? ఇన్ని రకాలుగా మోసం జరుగుతుంది' అన్నారు.

**ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా..?**

'శాసనసభలో, బయట బీఆర్ఎస్ ప్రశ్నిస్తే ఏం మాట్లాడుతున్నరు. నేను జానారెడ్డిని కాదు.. నేను ఫలానా కాదు.. కేసీఆర్ నీ గుడ్లపీకి గోళీలు ఆడుకుంటా? నిన్ను పండపెట్టి తొక్కుతా? నిన్ను చర్లపల్లి జైలులో వేస్తా? నీ పేగులు తీసి మెడలో వేసుకుంటా? ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా? దయచేసి ఆలోచన చేయాలి. 15 సంవత్సరాలు అన్నం తిన్నమో అటుకులు బుక్కినమో ఈ తెలంగాణ చెరను విడిపించడానికి అనేక పోరాటాలు చేసి.. అనేక లాఠీ దెబ్బలు తిని.. జైలులకు పోయినం. ఇప్పటికీ నాపై రైల్వే కేసున్నది. కోర్టు రమ్మని నోటీసులు ఇస్తున్నది. తెలంగాణ సాధించిన వ్యక్తిని పట్టుకొని.. ధీమాగా ఉన్న రాష్ట్రంగా తయారు చేసిన ముఖ్యమంత్రిని పట్టుకొని నిన్ను జైలులో వేస్తా.. పండపెట్టి తొక్కుతా? ఇదా భాషా? జైలులో వేస్తా అంటే కేసీఆర్ భయపడుతడా? జైలులకు తోకమట్టకు నేను భయపడుతనా? జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా?' అని ప్రశ్నించారు.

**రేవంత్‌రెడ్డి బీజేపీలోకి జంప్‌కొడతడట..**

'అబద్ధాలు, మోసం చేసే వ్యక్తులు ఎంతో కాలం ఉండలేరు. వాళ్లు వాళ్లే చెప్పుకుంటున్నరు. బీజేపోళ్ల స్టేట్‌మెంట్లు ఇస్తున్నరు. పార్లమెంట్ ఎన్నికలు అయిన తెల్లారే రేవంత్‌రెడ్డి మా బీజేపీలోకి జంప్‌కొడుతరని చెబుతున్నరు. ఎవడు ఎందులోకి జంప్‌కొడుతడో.. ఎవడు ఎందులో ఉంటడో.. ఏం జరుగుతుందో తెలియనటువంటి అనిశ్చిత పరిస్థితి. ఒక్కనాడు కూడా దాన్ని ముఖ్యమంత్రి దాన్ని ఖండిస్తలేదు. వాళ్లకు అభివృద్ధిపై దృష్టి లేదు. ప్రజల సంక్షేమం లేదు. నాగార్జున సాగర్‌లో 495 అడుగుల్లో నీరున్నా కూడా ఆ నాడు నేను పంటలకు నీళ్లు ఇప్పించినా ఖమ్మం, నల్లగొండ జిల్లాకు. ఒక్కసారి కూడా పంటలు ఎండనివ్వలేదు. పాలేరు ఎప్పుడూ మత్తడి దుంకే పరిస్థితి ఉండేది. ఇవాళ 510 అడుగులున్నా.. నేను హెచ్చరించినా పంటలు ఎండబెట్టారే తప్పా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఉపేందర్‌రెడ్డి చెబుతున్నడు సార్ మా నేలకొండపల్లి మండలంలో పంటలు బాగా ఎండిపోయినయ్ అని చెబుతున్నడు. నాకు ఆశ్చర్యమేసింది. భక్త రామదాసుకు ఏమంది? బ్రహ్మాండంగా ప్రాజెక్టు కట్టినం కదా? అంటే.. అనేక రకాలు బాధలు సర్. పాలేరు ఎండబెట్టినరు. కరెంటు కూడా సరిగా ఇయ్యలేదు. చాలా పంటలు ఎండిపోయినయ్ అని చెబుతున్నరు. రైతుబంధు అందరికీ రాలేదా? మరి యుద్ధం చేద్దామా? పోరాడుతామా?' అని ప్రశ్నించగా.. పోరాడుదామని జనం నినదించారు.

## తెలంగాణను భ్రష్టు పట్టించి...

# కోట్లు కొల్లగొట్టారు

## : మంత్రి సురేఖ



మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో కోలాహలంగా మొదలైంది. రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి నర్సిరెడ్డి, మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ భూ%శీ%రెడ్డి తదితరులకు కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు ఘన స్వాగతం పలికి, వారిని సత్కరించారు, అనంతరం కొండపాక సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కొండపాక మాజీ సర్పంచ్ చిట్టి మాధురి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వాసవి లింగరావు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంక్ష, లీలావతి, మల్లిఖార్జున్, హరీఫ్, వెంకట్, ఆనంతుల నరేందర్, చిన్న శ్రీనివాస్, మహదేవ్, చిరంజీవి , ఎరుపుల మల్లేశం, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి, కోట్ల రూపాయలు కొల్లగొట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంటు ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం కొండపాకలో కార్నర్ మీటింగ్ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. కెసిఆర్ కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల వంటి ప్రాజెక్టులలో కోట్ల రూపాయల పర్సెంటేజీలు తీసుకుని, వారి అవసరాల నిమిత్తమే పనులు చేశారని విమర్శించారు. మాజీ సీఎం కెసిఆర్ బయట పనులు వ్యవహారం చక్క దిద్దితే, ఆయన కుమారుడు కేటీఆర్ షాడో సీఎంగా పనిచేశారని పేర్కొన్నారు. ఆయా పనుల ప్రస్తావనకు సంబంధించి వారిని ప్రశ్నిస్తే తప్పించుకునే వారన్నారు. మంచి జరిగితే ఇది మావల్లే సాధ్యమైందని, చెడు జరిగితే ఎదుటి వాళ్ల మీదకు నెట్టేలా రాజకీయం చేశారని విమర్శించారు.

## మోడీని అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన

# పిటిషన్ తిరస్కృతి

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీని ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన వినతిని ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఉత్తర్ ప్రదేశ్ లోని పిలిభిత్ లో ఇటీవల ఇచ్చిన ప్రసంగంలో దేవుడు, మందిరం పేరిట ఆయన ఓట్లు కోరి, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనపై అనర్హత వేటేయాలని వినతిలో పేర్కొన్నారు. అర్జీదారుడి విషయాన్ని ఎన్నికల సంఘం చూడాల్సి ఉండగా ఆయన కోర్టును ఆశ్రయించడం పూర్తిగా దురుద్దేశంతో కూడిందని కోర్టు అభిప్రాయపడింది. న్యాయమూర్తి సచిన్ దత్తా ఆయన వినతిని కొట్టివేశారు. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ ముస్లింలను 'చొరబాటుదారులు' అనడానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. "తల్లులు, సోదరీమణుల బంగారం లెక్కలేసి, సంపద సమాచారాన్ని సేకరించి, దానిని పున:పంపిణీ చేస్తానని కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొంది.

వారు ఎవరికి పున:పంపిణీ చేస్తారు? ఇదివరలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దేశ సంపదపై ముస్లింలదే ప్రధాన హక్కు అని అన్నారు" అని మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'మీ కష్టార్జితం చొరబాటుదారులకు పోవాలా? దానిని మీరు ఆమోదిస్తారా?' అని కూడా మోడీ ప్రసంగంలో ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల సంఘం బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసులు జారీ చేసింది. స్టార్ ప్రచారకులు తమ ప్రసంగంలో సంయమనం పాటించాలని పేర్కొంది.



## ఎన్నికల రేసు నుంచి తప్పుకున్న

# మరో కాంగ్రెస్ అభ్యర్థి



మధ్యప్రదేశ్ లోని ఇందోర్ నియోజక వర్గం నుంచి పోటీ చేయాల్సిన కాంగ్రెస్ నాయకుడు అక్షయ్ కాంతి బమ్ సోమవారం లోక్ సభ ఎన్నికల నుంచి తన నామినేషన్ ఉపసంహరించు కున్నారు. ఇందోర్ లోక్ సభ సీటుకు బిజెపి ఎంపీ శంకర్ లాల్వానీ కి వ్యతిరేకంగా అక్షయ్ కాంతి బమ్ నిలబడ్డారు. నాలుగో దశ ఎన్నికలు మే13న జరుగనున్నాయి. ఆ రోజున ఇందోర్ లోక్ సభ సీటుకు కూడా ఎన్నికలు జరుగుతాయి. అక్షయ్ కాంతి బమ్ తన నామినేషన్ ఉపసంహరిం చుకోగానే ఆయనను ఇందోర్ బిజెపి నాయకుడు, ఎంఎల్ఏ కైలాస్ విజయ్ వర్గీయ బిజెపిలోకి ఆహ్వానించారు. ఆయన ట్విట్టర్ లో కూడా పోస్ట్ పెట్టారు.

# కాంగ్రెస్‌కు సీపీఎం షాక్



**నల్గొండ:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేసిన కామ్రేడ్లు.. లోక్ సభ ఎన్నికల్లో పంథా మార్చారు. టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి కి కామ్రేడ్లు ఊహించని షాక్ ఇచ్చారు. ఇటీవలే సీపీఎం ముఖ్య నాయకులతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అయితే.. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉండడంతో.. దేశంలో బీజేపీని ఓడించేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి సీపీఎం నేతలు కూడా అంగీకరించారు. కట్ చేస్తే.. సీపీఎం తరపున భువనగిరి పార్లమెంట్ స్థానంలో పోటీకి దిగిన జహంగీర్‌కు మద్దతు ఇవ్వాలని కామ్రేడ్లు కాంగ్రెస్ పార్టీని పట్టుబట్టారు. కానీ అందుకు సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ససేమిరా అనటంతో.. కామ్రేడ్లు రూట్ మార్చారు. తాము పోటీ చేస్తున్న భువనగిరి స్థానం నుంచి పోటీ తగ్గేదేలేదంటూ కాంగ్రెస్ పార్టీకి చెప్పేశారు. దీంతో.. రాష్ట్రంలోని మిగతా స్థానాల్లో పరిస్థితి ఎలా ఉన్నా.. భువనగిరిలో మాత్రం మిత్రపక్షాల నుంచి కూడా కాంగ్రెస్ అభ్యర్థికి పోటీ ఉండనుందన్న మాట. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గం.. టి. జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌ను బలపర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ మతోన్మాద శక్తుల ఓటమి కోసం పార్టీ నిర్వహిస్తున్న రాజకీయ ప్రచారం గురించి సమావేశంలో సమీక్షించారు. దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు బీజేపీ చేసిన అన్యాయాలను ఎండగట్టే కృషిని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఈ కృషికి తోడ్పడేందుకు, పార్టీ యొక్క స్వతంత్ర రాజకీయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గానూ భువనగిరి మినహా.. మిగిలిన 16 స్థానాల్లో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్నందుకు గానూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపర్చాలని ప్రజలను కోరారు.

# గ్రాడ్యుయేట్స్ కోసం బీజేపీ కసరత్తు



**హైదరాబాద్:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పైన బిజెపి కసరత్తు ప్రారంభించిందా? ఆశావాహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారా? అభ్యర్థి ఎవరైతే విజయ అవకాశాలు ఎక్కువగా ఉంటాయో బిజెపి లెక్కలు వేస్తుందా? గతంలో నాలుగో స్థానంలో ఉన్న బిజెపి ఈసారి గెలవడానికి ఎలాంటి ప్రణాళికన రూపొందిస్తుంది? పార్టీ వర్గాల్లో ఎలాంటి చర్చ జరుగుతుంది? వాచ్ దిస్ స్టోరీ. పట్టభద్రుల నియోజక వర్గం ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల అయింది.. కమలం పార్టీ నుండి అభ్యర్థి ఎవరు అనే చర్చ జరుగుతుంది... గ్రాడ్యుయేట్ లో బీజేపీ పట్టు ఉందనే ఉద్దేశ్యం తో పలువురు బీజేపీ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టినట్టు సమాచారం ....వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నికకు షెడ్యూల్ వచ్చింది.... మే 27 న ఎన్నిక జరగనుంది... పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఎన్నికైన తరవాత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం తో ఉప ఎన్నిక వచ్చింది .. ప్రధానంగా మూడు పార్టీలు ఈ సీటు ను కైవసం చేసుకునేందుకు ప్రయత్నం చేసుకుంటున్నాయి... కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థి నీ ప్రకటించింది... కమలం పార్టీ నుండి అభ్యర్థి ఎవరు అనే చర్చ జరుగుతోంది...గత ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి పోటీ చేశారు.... బీజేపీ నాలుగో స్థానం లో నిలిచింది... ఈ సారి చాలా మందే పోటీ పడుతున్నారు... వాతావరణం బాగుందని భావిస్తున్నారు ఆశావహులు....గత ఎన్నికల్లో పోటీ చేసిన ప్రేమేందర్ రెడ్డి ఈ సారి కూడా తనకే టికెట్ ఇవ్వాలని అడుగుతున్నారని తెలుస్తుంది... మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కూడా టికెట్ ఆశిస్తున్నారని పార్టీలో చర్చ జరుగుతుంది... టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారనీ పార్టీ వర్గాలు అంటున్నాయి... ఇక మరో బిజెపి సీనియర్ నేత రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి కూడా టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు.... పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్నారు...ఓటర్ల నమోదు ను కూడా స్వయంగా చెపించుకున్నారు... వీరితో పాటుగా పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి సిద్ధమంటుందట... ముఖ్యంగా గత గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈమె పోటీ చేశారు కూడా...కాబట్టి ఆ నియోజకవర్గాల్లో విస్తృతంగా ఓటర్లను కలిసినందున... ఈసారి పార్టీ ఆదేశిస్తే తాను కూడా పోటీ చేస్తానని తన సన్నిహితులతో రాణి రుద్రమదేవి చెప్పినట్లు సమాచారం...వీరితో పాటుగా స్థానిక నేతలు కూడా ఆశపడుతున్నరని తెలుస్తుంది...బీజేపీ నేతలే కాదు ఒకరిద్దరు విద్యా వేత్తలు కూడా సీటు అడుగుతున్నారని తెలుస్తుంది... విద్యా సంస్థల అధినేత ఎవియన్ రెడ్డి పార్టీ లో చేరి టీచర్ ఎమ్మెల్సీ గా పోటీ చేసి గెలవడం తో వరంగల్ కు చెందిన విద్యా సంస్థల అధినేత లు కన్నేసినట్లు ప్రచారం జరుగుతుంది.

# అప్పటి ఆధిక్యం నిలిచేనా.....?



లోక్‌సభ ఎన్నికల రెండో దశలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రత్యేకమైన సమస్య నెదుర్కొంటున్నది. రెండో దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో అత్యధిక స్థానాలు బీజేపీ అధీనంలో ఉన్నాయి. నేడు పోలింగ్ జరగనున్న 87 స్థానాలలో బీజేపీ, దాని మిత్రపక్షాలు 2019లో 62 కైవసం చేసుకోగా, కేవలం 24 సీట్లలో మాత్రమే ఇండియా కూటమి విజయం సాధించింది. ఆ ఆధిక్యతతో అధికార కూటమి ప్రస్తుత ఎన్నికలలో కూడా అత్యధిక సీట్లను గెలుచుకోగలదనుకోవడం భ్రమే అవుతుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. 2019 నాటి సంఖ్యాబలం ప్రస్తుత పరిస్థితులను ప్రతిబింబించడం లేదు. 2019 అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూసినప్పుడు అధికార ప్రతిపక్ష కూటముల బలాబలాల్లో చోటుచేసుకున్న మార్పులు తెలియవస్తాయి. 2019 అనంతర అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన ఆధిక్యతలతో సర్దుబాటు చేసినప్పుడు ఉభయ కూటముల మధ్య పోటీ ఇంచుమించు సమస్థాయిలో ఉన్నట్టు అర్థమవుతుంది. ఈ ప్రకారం ఎన్‌డీఏ 44 సీట్లలోను, ఇండియా కూటమి 43 సీట్లలోను ముందంజలో ఉన్నట్టు స్పష్టమవుతుంది. బీజేపీకి మరో సమస్య కూడా ఉన్నది. రెండు రాష్ట్రాలలో మినహా బీజేపీ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న సీట్లలో ఆ పార్టీ వివిధ స్థాయిలలో బలహీనంగా ఉన్నది. కాగా ఇండియా కూటమి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలు ఇప్పటికీ ఆ ప్రతిపక్ష కూటమికి కంచుకోటలుగా ఉన్నాయి. బీజేపీ ఎట్టి పరిస్థితులలోను ఆ కోటల్లో పాగా వేయలేదు. చెప్పవచ్చిన దేమిటంటే ఈ రెండో దశ ఎన్నికలలోను బీజేపీ నష్టాలను చవి చూడనున్నది. ఎన్‌డీఏ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో పోలింగ్ శాతం, ఇండియా భాగస్వామ్యపక్షాలు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాలలో కంటే తక్కువగా ఉంటే అధికార కూటమికి సంభవించే నష్టాలు గణనీయమైనవిగా ఉంటాయి. రెండో దశ ఎన్నికలు జరగనున్న స్థానాలలో ఇండియా కూటమి గతంలో వలే ఇప్పుడూ బలోపేతంగా ఉండడానికి ప్రధాన కారణం కేరళ. ఈ రాష్ట్రంలోని మొత్తం 20 లోక్‌సభ స్థానాలలోనూ నేడు పోలింగ్ జరగనున్నది లోక్‌సభ ఎన్నికలలో ఇంతవరకు ఈ రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి కూడా విజయం సాధించలేకపోయింది. అయితే తన ఓట్ల శాతాన్ని మెరుగుపరచుకుంటూ వస్తోంది. 2019లో ఒక నియోజకవర్గం%-% తిరువనంతపురంలో బీజేపీ రెండవ స్థానంలో ఉన్నది. స్వల్ప శాతం ఓట్ల తేడాతో ఓడిపోయింది. మరో రెండు నియోజకవర్గాలలో ఓట్ల వాటాలో నాలుగో స్థానంలో ఉన్నది. కేరళలో బీజేపీ తన ప్రప్రథమ విజయాన్ని సాధించగలిగితే ఆ పార్టీ మహదానందభరితమవుతుంది అయితే కేరళలో గెలుచుకునే సీట్లు బీజేపీ మొత్తంగా గెలుచుకునే సీట్ల సంఖ్యను పెద్దగా పెంచలేవు. ఈ రెండో దశ ఎన్నికలలో బీజేపీ అదృష్ట దురదృష్టాలు కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర లో నిర్ణయమవనున్నాయి. గత సార్వత్రిక ఎన్నికలలో మూడు రాష్ట్రాలలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న బీజేపీ ఈసారి గట్టి పోటీ నెదుర్కొంటున్నది. కర్ణాటకలో రెండో విడత పోలింగ్ జరగనున్న 14 స్థానాలు రాష్ట్ర దక్షిణ ప్రాంతంలో ఉన్నాయి. పాత మైసూరు, కూర్గ్, కోస్తా ప్రాంతాలలో ఈ నియోజకవర్గాలు ఉన్నాయి. కోస్తా ప్రాంతాలలో బీజేపీకి మొదటి నుంచీ మంచి ఆదరణ ఉన్నది. పాత మైసూరు సంస్థానంలో బీజేపీకి పెద్దగా ఆదరణ లేదు. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుచుకున్న ఒకే ఒక్క స్థానం మైసూరు ప్రాంతంలోనే ఉన్నది. మిగతా రెండు నియోజకవర్గాలను జనతాదళ్ (సెక్యులర్) గెలుచుకున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఒక్కలిగ కులస్తులదే పూర్తి ప్రాబల్యం. యూపీలో ఆర్‌ఎల్‌డీతో పొత్తు దోహదం చేసిన విధంగా ఒక్కలిగల నాయకత్వంలోని జనతాదళ్ (ఎస్)తో మైత్రి కర్ణాటకలో తన విజయావకాశాలను మెరుగుపరుస్తుందని బీజేపీ విశ్వసిస్తోంది. గతంలోని ఎన్నికల ఫలితాలను పరిశీలించినప్పుడు బీజేపీ%-%జనతాదళ్(ఎస్) పొత్తు ఉభయతారకమైనదని చెప్పవచ్చు. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూస్తే నేడు పోలింగ్ జరగనున్న 14 స్థానాలలో తొమ్మిదిని గెలుచుకోవలసి ఉంటుంది. అయితే బీజేపీ%-%దళ్(ఎస్)లకు లభించిన ఓట్లను కలిపి లెక్కిస్తే కాంగ్రెస్‌కు ఈ 14 సీట్లలో కేవలం 3 మాత్రమే లభించే అవకాశమున్నది. ఇందుకు బీజేపీ, జనతాదళ్(ఎస్) పార్టీల మధ్య ఓట్ల బదిలీ పూర్తిగా జరగవలసి ఉంది. అయితే అది జరిగే అవకాశం లేదు. అంతేకాకుండా సిద్ధరామయ్య ప్రభుత్వానికి లభిస్తున్న విశేష ప్రజాదరణ కాంగ్రెస్‌కు లబ్ధి సమకూర్చనున్నది. ఓటర్లు నిజంగా కాంగ్రెస్ వైపు మొగ్గితే బీజేపీ%-% దళ్(ఎస్) కూటమి 3 నుంచి 5 స్థానాలను కోల్పోయే అవకాశమున్నది. రాజస్థాన్‌లో కూడా ఇండియా కూటమి మంచి లబ్ధి పొందే అవకాశమున్నది. అయితే మొదటి దశలో మాదిరిగా ఈ రెండో దశలో లబ్ధి పొందే అవకాశం లేదు. రాజస్థాన్‌లో ఈ రెండో దశ ఎన్నికలు మార్వార్, మేవార్ హరోటి ప్రాంతాలలో జరగనున్నాయి. 2019 సార్వత్రిక, 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రాంతాలలోనే బీజేపీ ఘన విజయాలు సాధించింది. ఈ మూడు ప్రాంతాలలోని 13 నియోజకవర్గాలలో కేవలం 4 స్థానాలలో మాత్రమే కాంగ్రెస్‌కు విజయావకాశమున్నది. రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీతో పొత్తు పెట్టుకోవడంతో పాటు చివరి క్షణంలో భారత్ ఆదివాసీ పార్టీతో ఒక అవగాహనకు వచ్చినందున మరో మూడు సీట్లను కూడా కాంగ్రెస్ గెలుచుకోవచ్చు. మొత్తం మీద బీజేపీ మరో 3 నుంచి 5 సీట్లను కోల్పోయే అవకాశమున్నది. మహారాష్ట్రలో ఈ సార్వత్రిక ఎన్నికలు ఐదు విడతలుగా జరగనున్నాయి. సిట్టింగ్ ఎంపీలలో అత్యధికులు, గణనీయమైన సంఖ్యలో ఎమ్మెల్యేలు ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలకు చెందినవారే కావడం గమనార్హం. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే నాయకత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తమ మాతృ పార్టీ పేరు, చిహ్నాన్ని స్వాయత్తం చేసుకోవడంలో సఫలమయ్యాయి. ఈ రెండు పార్టీల మాతృపార్టీలు ఇప్పుడు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే), ఎన్‌సీపీ%-%శరద్‌చంద్ర పవార్ అనే కొత్త పేర్లతో వ్యవహరింపబడుతున్నాయి. మాతృపార్టీల కార్యకర్తల్లో అత్యధికులు ఈ రెండు పార్టీల పక్షానే ఉన్నారు. అలాగే ఓటర్లు కూడా. గత అసెంబ్లీ ఎన్నికలలో శివసేన, ఎన్‌సీపీలకు లభించిన ఓట్లు సమాన స్థాయిలో చీలిపోతే బీజేపీ, దాని మిత్రపక్షాలు నేడు పోలింగ్ జరగనున్న 8 సీట్లలో మూడింటిని కోల్పోతాయి. వంచిత్ బహుజన్ అఘాది ఈ రెండో విడత ఎన్నికలలో 6 స్థానాలలో పోటీ చేస్తోంది. 2019లో కంటే ఇప్పుడు వీబీఏ బలహీనంగా ఉన్నప్పటికీ పలు స్థానాలలో ఇండియా కూటమికి చెప్పుకోదగిన నష్టాన్ని కలిగించే అవకాశమున్నది. మొత్తం మీద మహారాష్ట్రలో ఈ విడత ఎన్నికలలో ఇండియ కూటమి పరిమిత లబ్ధిని మాత్రమే పొందగలదు. ఇతర రాష్ట్రాలలో నేడు పోలింగ్ జరగనున్న కొద్ది నియోజకవర్గాలలో కూడా బీజేపీకి స్వల్ప నష్టం జరిగే అవకాశమున్నది. ఛత్తీస్‌గఢ్‌లో నేడు పోలింగ్ జరగనున్న మూడు నియోజకవర్గాలలోను కాంగ్రెస్ గెలిచే అవకాశమున్నది. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర బెంగాల్ ప్రాంతపు మూడు నియోజకవర్గాలలో బీజేపీ ఒక ప్రధాన పోటీదారుగా ఉన్నది. గత అసెంబ్లీ ఎన్నికలలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ మూడు నియోజకవర్గాలలో రెండిటిపై పూర్తి పట్టును సాధించింది. బిహార్‌లో ముస్లిం జనాభా అత్యధికంగా ఉన్న సీమాంచల్, భాగల్పూర్ ప్రాంతాలలో నేడు పోలింగ్ జరగనున్నది. ఈ ప్రాంతాలలోని పూర్ణియా నియోజకవర్గంలో ఇండియా కూటమి అంతర్గత విభేదాలు దానికి ప్రతికూలంగా పరిణమించే అవకాశమున్నది. ఇక కిషన్‌గంజ్ నియోజకవర్గంలో ఎఐఎమ్ఐఎమ్ నుంచి ఇండియాకు గట్టి సవాల్ ఎదురవుతున్నది. పశ్చిమ యూపీలో నేడు పోలింగ్ జరగనున్న ఎనిమిది నియోజకవర్గాలలో ఎస్పీ%-% కాంగ్రెస్ కంటే బీజేపీ%-%ఆర్‌ఎల్‌డీకే స్పష్టమైన ఆధిక్యత ఉన్నది. అయితే రెండు అంశాలు బీజేపీకి ప్రతికూలంగా పరిణమించవచ్చు. పశ్చిమ యూపీకి ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలనే డిమాండ్‌ను మాయావతి మళ్లీ తలకెత్తుకున్నారు (ఆర్‌ఎల్‌డి ఒకప్పుడు ఇదే డిమాండ్ చేస్తుండేది). మరో అంశం బీజేపీ పట్ల రాజ్‌పుట్‌ల అసంతృప్తి. అభ్యర్థుల ఎంపికలో తమ వర్గం వారికి సముచిత ప్రాధాన్యమివ్వనందుకు బీజేపీ పట్ల రాజ్‌పుట్‌లు అసంతృప్తితో ఉన్నారు. 18వ సార్వత్రిక ఎన్నికల రెండో దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు అన్నిటిలోను 2019లో 70 శాతం పోలింగ్ జరిగింది. మిగతా దశలలో కంటే రెండో దశలోనే అత్యధిక పోలింగ్ జరిగింది. మరి ఈసారి ఈ దశలో పోలింగ్ శాతం, ముఖ్యంగా హిందీ రాష్ట్రాలలో తగ్గిపోనున్నదా? ఈ సంభావ్య విషయం బీజేపీని అమితంగా కలవరపరుస్తోంది.

# ఓటు బదిలీ జరిగేనా....?



సిరిసిల్ల : కాంగ్రెస్ సర్కారు రావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి నాయకులు క్యూ కట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీని వీడిన వారు సైతం మళ్లీ సొంతగూటికి చేరుతున్నారు. తిరిగి వచ్చిన నేతలు, పార్టీ మారిన వలస నేతలు అంతా తమదే పెత్తనం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరికొందరు బీఆర్ఎస్ నుంచి బీజేపీ బాట పట్టిన వారూ ఉన్నారు. సిరిసిల్ల, వేములవాడ రెండు నియోజకవర్గాల్లో వలస వచ్చిన నేతలతో లోక్‌సభ ఎన్నికల్లో ఎంతవరకు ప్రయోజనం చేకూరుతుందనే చర్చ పార్టీలో మొదలైంది.

# ఎంఐఎంలో భయం మొదలైందా..

## హైదరాబాద్‌లో అదే జరగనుందా....!




తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. పోలింగ్‌కు మరో 17రోజుల సమయం మాత్రమే ఉంది. ఎక్కువ సీట్లలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. అభ్యర్థులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ వ్యాప్తంగా 17లోక్‌సభ స్థానాలు ఉన్నప్పటికీ.. అందరి గురి కేవలం 16 స్థానాలే.. ఈ నియోజకవర్గాల్లోనే గెలుపు కోసం అన్ని పార్టీల అభ్యర్థులు పోటీపడుతుంటారు. మరో నియోజకవర్గం గురించి అసలు ప్రస్తావనే ఉండదు.. ఎందుకంటే ఎన్నికలకు ముందే అక్కడి ఫలితం ఎలా ఉంటుందో ప్రజలందరికీ తెలుసు. అదే హైదరాబాద్ నియోజకవర్గం. ఓవైసీ కుటుంబానికి 35 ఏళ్ల నుంచి ఈ నియోజకవర్గం అడ్డాగా మారింది. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. పోలింగ్‌కు మరో 17రోజుల సమయం మాత్రమే ఉంది. ఎక్కువ సీట్లలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. అభ్యర్థులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ వ్యాప్తంగా 17లోక్‌సభ స్థానాలు ఉన్నప్పటికీ.. అందరి గురి కేవలం 16 స్థానాలే.. ఈ నియోజకవర్గాల్లోనే గెలుపు కోసం అన్ని పార్టీల అభ్యర్థులు పోటీపడుతుంటారు. మరో నియోజకవర్గం గురించి అసలు ప్రస్తావనే ఉండదు.. ఎందుకంటే ఎన్నికలకు ముందే అక్కడి ఫలితం ఎలా ఉంటుందో ప్రజలందరికీ తెలుసు. అదే హైదరాబాద్ నియోజకవర్గం. ఓవైసీ కుటుంబానికి 35 ఏళ్ల నుంచి హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అడ్డాగా మారింది. 1984 నుంచి 2004 వరకు సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ ఎంపీగా ఉండగా.. 2004 నుంచి ఇప్పటివరకు అసదుద్దీన్ ఓవైసీ ఎంపీగా ఉంటూ వస్తున్నారు. ముస్లిం ఓట్లు అధికంగా ఉండటంతో ఈ నియోజకవర్గంలో గెలుపు ఓవైసీ కుటుంబానికి సులభమైంది. ఈ ఎన్నికల్లోనూ ఎంఐఎం పార్టీ గెలుపు లాంఛనమేనని అంతా భావించారు.

# పోటీకి చైనా భయపడదు అమెరికాకు డ్రాగన్ స్పష్టీకరణ




**బీజింగ్ :** దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను గాడిలో పెట్టేందుకు అమెరికా, చైనాల మధ్య ఐదు సూత్రాలపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఇందులో అంతర్జాతీయ, ప్రాంతీయ వివాదాలపై సంప్రదింపులు కొనసాగించడం, రెండు దేశాల ప్రత్యేక దూతల మధ్య కమ్యూనికేషన్‌ను బలోపేతం చేయడం, ఇరు దేశాల ప్రభుత్వాధినేతల సూచనలకు అనుగుణంగా ద్వైపాక్షిక మైత్రిని వృద్ధి చేసుకోవడం, అన్ని స్థాయిల్లోనూ ఉన్నతాధికారులు పరస్పర పర్యటనలు చేపట్టడం ఇందులో ఉన్నాయి. అమెరికా విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య శుక్రవారం ఇక్కడ భేటీ తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు చైనా మద్దతు, చౌక వస్తువులతో ప్రపంచ మార్కెట్‌ను డ్రాగన్ ముంచెత్తడం సహా అనేక అంశాల్లో ఇరు దేశాల మధ్య విభేదాల నేపథ్యంలో ఈ అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. జిన్‌పింగ్, బ్లింకెన్‌తో భేటీపై చైనా అధికారిక మీడియా ఓ కథనాన్ని వెలువరించింది. దీని ప్రకారం.. పోటీకి చైనా భయపడబోదని జిన్‌పింగ్ స్పష్టంచేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు చైనా మద్దతు ఇవ్వడం, దక్షిణ చైనా సముద్రంలో ఫిలిప్పీన్స్‌తో ఉద్రిక్తతలను పెంచుతున్న డ్రాగన్ చర్యలను బ్లింకెన్ ప్రస్తావించారు.

## కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ ఇద్దరు ఉగ్రవాదులు మృతి



**శ్రీనగర్ :** ఉత్తరకాశ్మీర్‌లోని బారాముల్లాలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. మరో ఇద్దరు భద్రతా సిబ్బంది, సాధారణ పౌరుడు తీవ్రంగా గాయపడ్డారు. జిల్లాలోని సోపోర్‌లో నౌపొరా ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం మధ్యాహ్నం ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్ శుక్రవారం ఉదయం వరకూ కొనసాగినట్లు పోలీసు ఉన్నతాధికారులు మీడియాకు తెలిపారు. పోలీస్, ఆర్మీ, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో కూడిన సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు అధికారులు చెప్పారు. ఈ ప్రాంతంలో దాక్కొని ఉన్న ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు చెప్పారు. రెండు రోజుల పాటు ఎన్‌కౌంటర్ జరగడంతో ముందు జాగ్రత్త చర్యగా ఈ ప్రాంతంలో ఉన్న అన్ని విద్యాసంస్థలను మూసివేసినట్లు సొపోర్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ షబీర్ అహ్మద్ రైనా తెలిపారు. పరిస్థితిని సమీక్షిం చినట్లు చెప్పారు. మరణించిన ఉగ్రవాదుల్ని ఇంకా గుర్తించలేదని చెప్పారు. గాయపడ్డ పౌరుడిని 35 ఏళ్ల ఫరూఖ్ అహ్మద్ దార్‌గా గుర్తించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం బండిపొరాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు.

## రెచ్చిపోయిన మిలిటెంట్లు.. సీఆర్పీఎఫ్ శిబిరంపై 2 గంటల పాటు కాల్పుల వర్షం




**ఇంఫాల్ :** జాతుల మధ్య వైరంతో గతేడాది అట్టుడుకిపోయిన ఈశాన్యం రాష్ట్రం మణిపుర్‌లో మరోసారి హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. బిష్ణుపుర్ జిల్లాలో భద్రతా సిబ్బంది క్యాంప్‌పై మిలిటెంట్లు కాల్పులకు తెగబడ్డారు. లోక్‌సభ ఎన్నికల రెండో విడతలో భాగంగా అవుటర్ మణిపుర్ స్థానానికి శుక్రవారం పోలింగ్ జరిగింది. నరన్‌సైనా ప్రాంతంలో ఓటింగ్ విధుల్లో పాల్గొన్న సీఆర్పీఎఫ్ సిబ్బంది నిన్న రాత్రి ఇక్కడి ఇండియా రిజర్వ్ బెటాలియన్ క్యాంప్ వద్ద బస చేశారు. అయితే, అర్ధరాత్రి దాటిన తర్వాత వీరిపై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. భద్రతా సిబ్బంది శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని కొండల ప్రాంతం నుంచి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అర్ధరాత్రి 12.30 గంటల తర్వాత మొదలైన కాల్పులు దాదాపు 2.30 గంటల వరకు సాగాయి. క్యాంప్‌పైకి మిలిటెంట్లు బాంబులు కూడా విసిరారు. అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ బలగాలు మిలిటెంట్లపై ఎదురుకాల్పులు జరపడంతో వారు పరారయ్యారు. ఈ ఘటనలో సీఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సర్కార్, హెడ్ కానిస్టేబుల్ అరూప్ సైనీ మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ప్రస్తుతం అటవీప్రాంతంలో నక్కిన మిలిటెంట్ల కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## అంతరిక్షంలో అణ్వాయుధాలపై రగడ ఓటింగ్‌కు దూరంగా చైనా...!



న్యూయార్క్: అంతరిక్షంలో అణ్వాయుధాల మోహరింపును నిషేధిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అమెరికా, బ్రిటన్, జపాన్ బుధవారం రాత్రి ప్రవేశపెట్టిన వివాదాస్పద తీర్మానాన్ని రష్యా వీటో చేసింది. ఓటింగ్‌కు చైనా దూరంగా ఉంది. ఈ తీర్మానానికి అనుకూలంగా భద్రతా మండలిలోని 15 సభ్య దేశాలకు గాను 13 దేశాలు ఓటు వేశాయి. ఒక్క అణ్వాయుధాలనే ఎందుకు, అన్ని రకాల ఆయుధాలపైన నిషేధం ఎందుకు విధించకూడదని రష్యా ప్రశ్నిస్తే అటు నుంచి సమాధానం లేదు. ఇందుకు సంబంధించి రష్యా ప్రతిపాదించిన సవరణను భద్రతా మండలిలో అమెరికాతో సహా ఏడు దేశాలు వ్యతిరేకించాయి. ఒక దేశం గైర్హాజరైంది. దీంతో ఆ సవరణ వీగిపోయింది. మామూలూగా ఏదైనా సవరణ ఆమోదం పొందాలంటే భద్రతా మండలిలో తొమ్మిది దేశాలు ఆమోదం అవసరం. ఈ స్థితిలో రష్యా ఆ తీర్మానాన్ని వీటో చేసింది. అమెరికా, దాని మిత్ర దేశాలు ముందుకు తెచ్చిన ఈ తీర్మానం 'అణ్వాయుధాలు తయారు చేయడం గానీ, అంతరిక్షంలో వాటిని మోహరించడం గానీ ఏ దేశమూ చేయరాదు.'' అని పేర్కొంటోంది. అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్ ఫీల్డు ఈ సందర్భంగా 1967 అంతర్జాతీయ ఒప్పందాన్ని గుర్తు చేశారు. ఈ ఒప్పందంలో అమెరికా, రష్యా రెండూ భాగస్వాములుగా ఉన్నాయని అన్నారు. అంతరిక్షంలో అణ్వాయుధాలను మోహరించే ఉద్దేశమేదీ తన ప్రభుత్వానికి లేదని వీటో అనంతరం రష్యా అధ్యక్షుడు పుతిన్ చేసిన ప్రకటనను ఆమె ఉదహరిస్తూ, మీరు రూల్స్ పాటించేవారే అయితే ఈ తీర్మానాన్ని ఎందుకు సమర్థించరు? మీరు ఏదో దాస్తున్నారు. అయోమయం సృష్టిస్తున్నారు. ఇది సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పుతిన్ యాంటీ శాటిలైట్ ఆయుధ సామర్థ్యాన్ని పుతిన్ కలిగి ఉన్నాడని, అయితే అది ఇంతవరకు ఆపరేట్ చేయలేదని ఫిబ్రవరిలో వైట్ హౌస్ పేర్కొన్న విషయాన్ని లిండా థామస్ గుర్తు చేశారు. ఐరాసలో రష్యా రాయబారి వాసిలీ నెబంజియన్ స్పందిస్తూ అమెరికా తీసుకొచ్చిన తీర్మానం మురికి ఉద్దేశంతోను, రాజకీయంతోనూ కూడినదని విమర్శించారు. అంతరిక్షంలో అన్ని రకాల ఆయుధాలను నిషేధించాలని అమెరికా ఎందుకు కోరడం లేదు అని ఆయన ప్రశ్నించారు.

## అట్టుడుకుతున్న అమెరికా వర్సిటీలు....!




**న్యూయార్క్ :** ఓ వైపు ప్రదర్శనలు.. మరోవైపు అరెస్టులు.. ఇదీ అమెరికా విశ్వవిద్యాలయాల్లో పరిస్థితి. గాజాపై ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ప్రదర్శనలు ఆగే సూచనలు కనిపించడం లేదు. కొన్ని విశ్వవిద్యాలయాలు విద్యార్థులతో చర్చలు జరుపుతుంటే, మరి కొన్నిమాత్రం పోలీసులను రంగంలోకి దింపుతున్నాయి. గురువారం ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో భారత సంతతి విద్యార్థిని అచింత్య శివలింగన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో జన్మించిన అచింత్య ప్రిన్స్‌టన్‌లో గ్రాడ్యుయేషన్ చేస్తున్నారు. ఆందోళనల్లో భాగంగా వర్సిటీ ప్రాంగణంలో టెంట్లు వేయడానికి ప్రయత్నించిన ఆమెను అరెస్టు చేశారు. మరో విద్యార్థి హసన్ సయ్యద్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. వెంటనే యూనివర్సిటీ అధికారులు ప్రాంగణంలోకి ప్రవేశించకుండా వీరిద్దరిపై నిషేధం విధించారు. జార్జివాషింగ్టన్ యూనివర్సిటీలోనూ పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలు జరిగాయి. ఇందులో విద్యార్థులతో పాటు.. ప్రొఫెసర్లూ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పలు యూనివర్సిటీల్లో వారం రోజుల్లో సుమారు 550కిపైగా విద్యార్థులు అరెస్టయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గురువారం ఇండియానా యూనివర్సిటీ బ్లూమింగ్టన్‌లో 33 మంది ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కనెక్టికట్ యూనివర్సిటీలో గుడారాలను పోలీసులు కూల్చివేశారు. ఒహాయెూ యూనివర్సిటీలోనూ ఇదే పరిస్థితి.

## మా ఓటు కూడా లాక్కోవద్దు....!



**శ్రీనగర్ :** అనంత్‌నాగ్ – రాజౌరి లోక్‌సభ సీటుకు ఎన్నికలను వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్‌ను బిజెపి సహా కొన్ని పార్టీలు కోరడంపై జమ్ము కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తి తీవ్రంగా మండిపడ్డారు. ''అనంత్‌నాగ్–రాజౌరిలో అవకాశాలు, పరిస్థితులను అంచనా వేయాల్సిందిగా కోరుతూ జమ్ము కాశ్మీర్ పాలనా యంత్రాంగానికి ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడం దిగ్భ్రాంతి కలిగించింది. చాలా కాలం తర్వాత జమ్ము కాశ్మీర్ ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం పెట్టుకున్నారు. ఈ ప్రభుత్వం మా నుండి అన్నీ లాగేసుకుంది. ఈ బ్యాలెట్‌ను కూడా లాక్కోకండి. కాశ్మీర్‌ను మండిపోయేలా చేసిన, తరతరాలను ప్రభావితం చేసిన 1987ను పునరావృతం చేయొద్దు.'' అని ముఫ్తి కోరారు. మే 7న ఇక్కడ ఎన్నికలు జరగాల్సి వున్నాయి. బిజెపి, జమ్ము కాశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్, జెఅండ్ కె అప్నీ పార్టీ, ఇండిపెండెంట్లు సహా పలువురు ఎన్నికను వాయిదా వేయాలని కోరారు. మంచు విపరీతంగా కురుస్తుండడంతో మొఘల్ రోడ్డును మూసివేశారని, దాంతో రాజౌరి, పూంచ్‌లకు చెందిన అభ్యర్థులు నామినేషన్ పత్రాలు కూడా దాఖలు చేయలేకపోయారని వారు తమ వినతి పత్రాల్లో పేర్కొన్నారు. ఈ సీటు నుండి బిజెపి పోటీ చేయడం లేదనేది ఆసక్తికరమైన అంశం. చాలా కాలం తర్వాత జమ్ము కాశ్మీర్ ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం పెట్టుకున్నారు. ఈ ప్రభుత్వం మా నుండి అన్నీ లాగేసుకుంది. ఈ బ్యాలెట్‌ను కూడా లాక్కోకండి. కాశ్మీర్‌ను మండిపోయేలా చేసిన, తరతరాలను ప్రభావితం చేసిన 1987ను పునరావృతం చేయొద్దు.'' అని ముఫ్తి కోరారు. మే 7న ఇక్కడ ఎన్నికలు జరగాల్సి వున్నాయి. బిజెపి, జమ్ము కాశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్, జెఅండ్ కె అప్నీ పార్టీ, ఇండిపెండెంట్లు సహా పలువురు ఎన్నికను వాయిదా వేయాలని కోరారు.

## వలస బాటలో యువత...!

మన దేశంలో యువత పెరుగుదల రేటు శాతంకు, ఉపాధి అవకాశాల పెరుగుదల రేటుకు మధ్య చాలా వ్యత్యాసం ఉన్నది. అందువల్లే మన యువత విదేశీ బాట పట్టాల్సిన పరిస్థితి వస్తోంది. దీంతో యువతపై ఆధారపడవలసి వస్తున్న వృద్ధతరం భీతిల్లుతోంది. అందుకే యువతను మన దేశ ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేలా చేయడమే పరిష్కారం. ఏ ప్రభుత్వానికైనా యువతకు ఉద్యోగాల కల్పన, పని అవకాశాలు కల్పించడమే ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలి. ప్రపంచ బ్యాంకు ప్రకారం భారతదేశం జనాభా నిధిని సద్వినియోగం చేసుకోవడం లేదు. పేరుకేమో యంగ్ ఇండియా అయితే, ఈ యంగ్ యువత విదేశాల పాలవుతున్నది. జనాభాలో యువత ఎక్కువగా ఉంటే జనాభా నిధి అని అంటారు. మనదేశంలో చాలామందికి భూమిగానీ, పెట్టుబడులు గానీ, స్థిరాస్తులు గానీ లేవు. 90 శాతం ప్రజలకు వారి శ్రమే వారి జీవనాధారం. అతి తక్కువ ఆదాయాలతో ఉద్యోగ భద్రత లాంటివి లేని అభద్రతాభావంతో బ్రతుకు లాగుతున్న యువత... ఈ దేశంలో మనకు ఏముందిలే, ఎక్కడికో పోయి బ్రతుకుదాములే అనుకుంటూ, ఈ దేశ ఉత్పత్తి ప్రక్రియలో తమను ఉపయోగించుకునే వారే లేరని తీవ్ర నిరాశతో ఉన్నది. 2014 ఎన్నికల్లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందో గానీ ఉన్న ఉద్యోగాలు పోయాయి. మన దేశ జీడీపీలో కుటుంబాల అప్పులు 2022-2023లో 40 శాతానికి చేరుకున్నది. ప్రజల పొదుపు శాతం మాత్రం ఐదు శాతానికి పడిపోయింది. ఇంత తక్కువ స్థాయిలో పొదుపు ఉండడం గత 47 సంవత్సరాల కాలంలో ఎప్పుడు లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేస్తున్నది. 2011-12, 2019-20 మధ్య కాలంలో సగటున దేశ ప్రజల పొదుపు జీడీపీలో 7.6 శాతంగా ఉండేది. ప్రజల ఆదాయాలు క్రమంగా తగ్గిపోవడం వలన పెరుగుతున్న వినియోగ వ్యయం ఆదాయాల స్తబ్దత వలన మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు అంటుతుండడం వలన పేదల వాటా జీడీపీలో క్రమంగా తగ్గిపోతున్నది. ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వారి ప్రకారం 34 వంతు ప్రజలు పోషక ఆహార లోపంతో ఉన్నందువలన గత్యంతరం లేక మన పాలకులు 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం, 50 కోట్ల మందికి ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాల్సి వస్తోంది. మన యువతకు మన దేశంలోనే ఉద్యోగాలు దొరకకపోవడం వల్లనే కదా విదేశాలకు పరుగులు తీస్తున్నారు. మన పాలకులు మాత్రం ఓట్ల కోసం కోట్లు కోట్లు అప్పులు చేసి ఉచితాలపై రాయితీలపై సబ్సిడీలపై వ్యయం చేస్తున్నారు ఐక్యరాజ్య సమితి ప్రపంచ వలస రిపోర్టు 2022 ప్రకారం 1990 నుండి 2020 వరకు మన దేశం నుంచి 1.80 కోట్ల మంది వలసపోయారు. 2020 నాటికి ఒక్క అమెరికాలోనే 27 లక్షల మంది మనవారు స్థిరపడ్డారు. అమెరికాలో 45 లక్షల మంది, 25 లక్షలు, సౌదీలో 34 లక్షల మంది భారతీయులు స్థిరపడ్డారు, వీరు అధికంగా ఆయిల్ నిక్షేపాలున్న యునైటెడ్ అరబ్ దేశాల్లో పనిచేస్తున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం 3.2 కోట్ల మంది భారతీయులు విదేశాలకు వెళ్లిపోయి ఓవర్సీస్ ఇండియన్స్‌గా ఉన్నారు. ప్రతి సంవత్సరం 25 లక్షల మంది భారతీయులు విదేశాలకు వలస పోతున్నారు. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద వలస అని చెప్పాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా జరుగుతుంది? సాధారణంగా తమ పిల్లలను బాగా చదివించగలిగితే తమ కుటుంబాలు బాగుపడతాయని తల్లిదండ్రులు భావిస్తారు. అయితే వారి ఆదాయ స్థాయి అంతంత మాత్రమే. అటువంటప్పుడు ప్రభుత్వాలే యువతకు కావలసిన సౌకర్యాలపై అంటే విద్య వైద్యం సాంకేతిక పరిజ్ఞానం తదితర వాటిపై ఖర్చుపెట్టి వీరిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. 2040 నాటికి మన జనాభాలో 59 శాతం మంది యువకులే ఉంటారు. మీరు మన దేశ అభివృద్ధికే కాకుండా ప్రపంచ దేశాల అభివృద్ధికి కూడా తోడ్పడుతూ, ప్రపంచానికే మెరిసే స్టార్స్ లాగా ఉంటారు. అయితే వారికి కావాల్సిన విద్య, వైద్య, ఆహారం తదితర వాటిపై ఖర్చు చేసే వారేరి. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం భారతదేశంలో పని చేసే వయసు వారు (15-59) 2011లో 61 శాతం ఉండగా 2021 నాటికి 64 శాతానికి పెరిగింది. మన యువతలో ప్రతి సంవత్సరం 8 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు. అయితే ఆర్థిక కార్యకలాపాలలో వీరి శాతం 2011లో 52 శాతంగా ఉండగా, 2021 నాటికి 37 శాతానికి పడిపోయింది. 2022 లో నిరుద్యోగ యువత మొత్తం నిరుద్యోగులలో 82.9 శాతం అని ఈ నివేదిక తెలియజేసింది. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరుగుతుంటే యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. మన పాలకులు వ్యవహరించే విధానాల వలన కోట్లకొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురవుతోంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించే అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే, పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు.


# పెరుగులో బెల్లం వేసుకుని తింటే......!



పెరుగు మనం నిత్యం తినే ఆహార పదార్థాల్లో అతి ముఖ్యమైనది. చాలా మందికి ఆహారంలో పెరుగు లేనిదే భోజనం పూర్తి కాదు. పెరుగుతో మంచి ఆరోగ్యం మీ సొంతమవుతుంది. ఎక్కువమంది పెరుగును అన్నంతో కలిపి తీసుకుంటారు. కొందరు పెరుగులో ఉప్పు, పంచదార కలిపి తింటారు.. అయితే, మీరు ఎప్పుడైనా పెరుగులో బెల్లం కలిపి తింటే ఎలా ఉంటుందో రుచి చూశారా..? అంతేకాదు..పెరుగులో బెల్లం కలిపి తినటం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగు, బెల్లం రెండింటిలోనూ పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. పెరుగు, బెల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను చూద్దాం. శరీరంలో రక్తం తక్కువగా ఉన్నా అంటే రక్తహీనతతో బాధపడుతున్నవారికి బెల్లం, పెరుగు తినడం వల్ల మేలు జరుగుతుంది. బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరాన్ని అనేక వ్యాధుల నుండి కాపాడుతుంది. పెరుగులో ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం, ఫాస్పరస్ ఉన్నాయి. పెరుగు బెల్లం కలిపి తినటం వల్ల రక్తహీనతను తొలగిస్తుంది. శరీరంలో రక్తం తక్కువగా ఉన్నవారు అంటే రక్తహీనత ఉన్నవారు పెరుగు, బెల్లం తినాలి. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత సమస్య దూరమవుతుంది.


అంతేకాదు.. జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. జీర్ణవ్యవస్థ సరిగా పనిచేయనప్పుడు మలబద్ధకం, విరేచనాలు, వాంతులు సర్వసాధారణం. ఇలాంటి సమయంలో పెరుగు, బెల్లం రోజువారీ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. పైగా బరువు తగ్గడంలో కూడా పెరుగు బెల్లం సహాయపడుతుంది. మీరు బరువు పెరగడం గురించి ఆందోళన చెందుతుంటే, మీ రోజువారీ ఆహారంలో బెల్లం పెరుగుతో కలిపి తినటం అలవాటుగా చేసుకోండి. పెరుగు, బెల్లం తింటే గంటల తరబడి కడుపు నిండుగా ఉంటుంది. త్వరగా ఆకలి వేయకపోవటంతో అతిగా తినకుండా అడ్డుకుంటుంది. దీంతో బరువు తగ్గుతారు. అలాగే, పెరుగు, బెల్లం కలిపి తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటే, మీరు తరచుగా అనారోగ్యానికి గురవుతుంటే పెరుగు, బెల్లం తినాలి. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. జలుబు, దగ్గు వంటి వ్యాధులను నివారిస్తుంది.

# స్మోక్ బిస్కెట్లపై నిషేధం!



చెన్నైలో రెడీ–టు–ఈట్ స్మోక్ పిటా, స్మోక్ బిస్కెట్లు మరియు లిక్విడ్ నైట్రోజన్ ఉపయోగించి వండిన ఆహారాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ఆహార భద్రత విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. తాజాగా కర్నాటక రాష్ట్రానికి చెందిన ఓ బాలుడు పొగ బిస్కెట్లు తిని స్పృహ తప్పి పడిపోయాడు, అందుకు సంబంధించిన వార్త ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. దీంతో ప్రజలలు పెద్ద సంఖ్యలో నైట్రోజన్ ఆహార ఉత్పత్తులను నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అయితే గత మూడు రోజులుగా చర్చనీయాంశంగా మారిన స్మోక్ బిస్కెట్లు, స్మోక్ పిటా వంటి లిక్విడ్ నైట్రోజన్ ఫుడ్ ఉత్పత్తుల వినియోగానికి ఇప్పుడు తెరపడింది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆహార భద్రతా శాఖ లిక్విడ్ నైట్రోజన్ ఆహార ఉత్పత్తులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసి, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ద్రవ మరియు వాయు నైట్రోజన్‌ను ఫుడ్ ప్రాసెసింగ్ మరియు బేకింగ్ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించవచ్చని మరియు దాని కోసం ఆహార భద్రతా విభాగం నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలని పేర్కొంది.

# ఐరన్ వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయా....




ఇనుము శరీరానికి రక్షణ కవచంగా పరిగణించబడుతుంది. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది. అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఎర్ర రక్త కణాలలో కనిపించే హిమోగ్లోబిన్‌లో ఇనుము ఒక ముఖ్యమైన భాగం. హిమోగ్లోబిన్ ఊపిరితిత్తుల నుండి ఇతర అవయవాలకు ఆక్సిజన్‌ను రవాణా చేయడం. అటువంటి పరిస్థితిలో, ఇనుము లోపం ఉంటే, మొత్తం వ్యవస్థ కదిలిస్తుంది. ఐరన్ కూడా రోగనిరోధక శక్తిని పెంచుతుంది కాబట్టి, దాని లోపం అనేక వ్యాధులకు కారణమవుతుంది.

శరీరంలో ఐరన్ లేకపోవడం వల్ల ఆయాసం, బలహీనత, కళ్లు తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు మొదలవుతాయి. శరీరంలో ఐరన్ తక్కువగా ఉండటం వల్ల అలసట ఉంటుంది. శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్ తగినంత మొత్తంలో చేరడం వల్ల అలసట అనుభూతి చెందుతుంది. దీనివల్ల బలహీనత, తలతిరగడం వంటి సమస్యలు కూడా రావచ్చు. శరీరంలో ఐరన్ లోపం ఉన్నప్పుడు, హిమోగ్లోబిన్ కూడా తగ్గుతుంది. అటువంటి పరిస్థితిలో, తగినంత ఆక్సిజన్ లేకపోవడం, దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పెరుగుతాయి. వ్యాయామం, నడక లేదా నడుస్తున్నప్పుడు ఈ సమస్య పెరుగుతుంది.

ఐరన్ శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీని లోపం వల్ల తలనొప్పి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు ఇనుము లోపం దృష్టి మరియు జ్ఞాపకశక్తిని కోల్పోవడానికి దారితీస్తుంది, ఎందుకంటే అటువంటి పరిస్థితిలో మెదడుకు ఆక్సిజన్ తగినంత మొత్తంలో లభించదు. సెరోటోనిన్ మరియు డోపమైన్ రెండూ శరీరం మరియు మెదడును రిలాక్స్‌గా ఉంచడానికి చాలా ముఖ్యమైన హార్మోన్లు. ఐరన్ స్థాయి తక్కువగా ఉన్నప్పుడు శరీరంలో ఈ రెండు హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది నిద్రపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.

# వేసవిలో రోజూ ఒక్క లవంగం తినండి...!

మన దేశంలో అనేక రకాల సుగంధ ద్రవ్యాలు లభిస్తాయి. వీటిని వంటల్లో, అలాగే ఆయుర్వేద వైద్యంలో కూడా వాడతారు. వివిధ రకాల దినుసులు వంటలకు ప్రత్యేక రుచిని తీసుకొస్తాయి. అయితే వీటిలోని మెడికల్ ప్రాపర్టీస్ కారణంగా అనారోగ్యాలు సైతం రావు. ముఖ్యంగా లవంగాలతో మంచి హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలోని సమ్మేళనాలు సమ్మర్ సీజన్‌లో వచ్చే ఆరోగ్య సమస్యలకు చెక్ పెడతాయి. ప్రతిరోజూ ఒక లవంగం పలుకు తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. దీనితో ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయో తెలుసుకోండి.

చర్మ ఆరోగ్యం: వేసవి కాలంలో అధిక వేడి, చెమట కారణంగా వివిధ రకాల చర్మ సమస్యలు రావచ్చు. ఆహారంలో వీటిని చేర్చుకుంటే ఈ సీజన్‌లో ఎదురయ్యే స్కిన్ ప్రాబ్లమ్స్ రిస్క్ తగ్గుతుంది. లవంగాల్లో యాంటీ ఏజింగ్ లక్షణాలు ఉంటాయి. ఇవి సమ్మర్‌లో అధిక వేడి వాతావరణం కారణంగా వచ్చే వృద్ధాప్యాన్ని తగ్గిస్తూ, చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

పోషకాలకు నిలయం: లవంగాల్లో విటమిన్లు, ఖనిజాలు, అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. వీటిలో విటమిన్లు E, C, A, D, రైబోఫ్లావిన్, థయామిన్ వంటి B-కాంప్లెక్స్ విటమిన్లు, ఆరోగ్యానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్లు సైతం ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. లవంగాలు



యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో వివిధ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. జీర్ణ ఆరోగ్యం: లవంగాల్లోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. ఇవి జీర్ణ ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించడంతో పాటు పేగు లోపలి కదలికలను మెరుగుపరుస్తాయి. లవంగాలు కార్మినేటివ్ ప్రభావంతో గ్యాస్, ఉబ్బరం నుంచి ఉపశమనం కల్పిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు: లవంగాల్లో ఎన్నో రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంతో పాటు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. నొప్పి నుంచి ఉపశమనం కల్పించే లక్షణాలు వీటి సొంతం.

# పిల్లలకు హార్లిక్స్, బోర్నవీటా తాగిస్తున్నారా......




చిన్నపిల్లల్లో శారీరక ఎదుగుదల కోసం చాలామంది తల్లిదండ్రులు ఉదయం తాగించే పాలల్లో హార్లిక్స్ లేదా బోర్నవీటా కలుపుతారు. దానివల్ల పిల్లలకు శక్తి లభిస్తుందని..వారు బలవంతులవుతారని తల్లిదండ్రుల నమ్మకం. వాటి తయారీ కంపెనీలు చేసే ప్రచారం కూడా అలానే ఉంటుంది. గత దశాబ్దాల నుంచి ఈ తంతు ఇలానే సాగుతోంది. ఫలితంగా వీటిని తయారు చేసే హిందుస్థాన్ యూనిలీవర్ కంపెనీ వేలకోట్లకు ఎదిగిపోయింది. పైగా వీటికి హెల్త్ డ్రింకులు అనే పేరు పెట్టింది. అయితే మంచి వెనుక చెడు ఉన్నట్టు.. అనంతరం నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ దృష్టికి ఈ విషయం వెళ్ళింది. ఈ డ్రింక్స్ సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయా? అని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఈ హెల్త్ డ్రింకుల తయారీలో ఆ కంపెనీ చక్కెర ను అధికంగా కలుపుతున్నట్టు తేలింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం హిందుస్థాన్ యూనిలీవర్ కంపెనీ పై ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్త్ డ్రింక్ అనే పేరును తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. పిల్లలకు హార్లిక్స్, బోర్నవీటా తాగించడం సరికాదని ఓ వ్యక్తి కీలకమైన ప్రశ్న లేవనెత్తాడు. దానికి సంబంధించిన ఒక వీడియోని కూడా రూపొందించాడు. దాన్ని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడంతో లక్షలాదిమంది వీక్షించారు. అనంతరం నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ దృష్టికి ఈ విషయం వెళ్ళింది. ఈ డ్రింక్స్ సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయా? అని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేయడంతో హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ విక్రయించే హార్లిక్స్, బూస్ట్ వంటి ఉత్పత్తులను హెల్త్ డ్రింక్స్ జాబితా నుంచి తొలగించింది. ఇక నుంచి వీటిని ఫంక్షనల్ న్యూట్రిషనల్ డ్రింక్స్ పేరుతో హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ విక్రయించనుంది. ఆ కంపెనీకి సంబంధించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రితీష్ తివారీ ఈ విషయాన్ని విలేకరుల ఎదుట ప్రకటించారు. తాజాగా తాము తీసుకున్న ఈ నిర్ణయం ఉత్పత్తిని, కచ్చితంగా, పారదర్శకంగా అందించేందుకు తోడ్పడుతుందని వెల్లడించారు. ఆ వీడియో చర్చనీయాంశమైన తర్వాత మాల్ట్ ఆధారిత డ్రింక్స్ వల్ల కలిగే ప్రయోజనాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. హిందుస్థాన్ యూనిలీవర్ వంటి కంపెనీ చక్కర అధికంగా కలపడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం కూడా ఉంది.. మరోవైపు చిన్న పిల్లల వైద్య నిపుణులు కూడా కేంద్ర వాదనలతో ఏకీభవించారు. హిందుస్థాన్ యూనిలీవర్ తయారు చేస్తున్న ఆ ఉత్పత్తుల్లో చక్కర పిల్లల ఆరోగ్యానికి సరికాదని నిరూపించారు. దానికి సంబంధించిన ఒక వీడియోని కూడా రూపొందించాడు. దాన్ని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడంతో లక్షలాదిమంది వీక్షించారు. అనంతరం నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ దృష్టికి ఈ విషయం వెళ్ళింది. ఈ డ్రింక్స్ సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయా? అని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేయడంతో హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ విక్రయించే హార్లిక్స్, బూస్ట్ వంటి ఉత్పత్తులను హెల్త్ డ్రింక్స్ జాబితా నుంచి తొలగించింది.

# రాత్రివేళ నగ్నంగా పడుకుంటే...



సాధారణంగా ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం ఎంతో ముఖ్యం. హెల్త్ సరిగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించగలం. అందుకే ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని వైద్యారోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకోసం చిన్న చిన్న టిప్స్ ను పాటించడం వలన లైఫ్ మరింత ఆనందంగా ఉంటుందని చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి ప్రధానంగా ఉండాల్సింది నిద్ర. సుఖమైన నిద్ర వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు అంటున్నారు. అయితే కొన్ని చిట్కాలను పాటించడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా, ప్రశాంతను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. నగ్నంగా పడుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటున్నాయని తెలియజేస్తున్నారు. నార్మల్ గా ఆరోగ్యకరమైన జీవనానికి నిద్ర ఎంతో అవసరం. నగ్నంగా పడుకోవడం వలన శరీర ఉష్ణోగ్రత తగ్గుతుందని, దీని వలన గాఢమైన నిద్రలోకి వెళ్లిపోతారట.

# ఎండ మండుతోంది.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..



ఎండలు మండుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి సూర్యుడు నిప్పు కణికలాగా సెగలు కక్కుతున్నాడు. దేశం మొత్తం ఇదే తీరుగా వాతావరణం ఉంది.. 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతోంది.. కొన్నిచోట్ల 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది.. దీనిని హీట్ వేవ్ అని పిలుస్తుంటారు. సాధారణంగా మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు మించిపోతే దానిని హీట్ వేవ్ అని పిలుస్తారు. మనదేశంలో హిమాలయ పర్వతాల పరిధిలో ఉన్న రాష్ట్రాలు కూడా హీట్ వేవ్ పరిస్థితులకు గురవుతున్నాయంటే వాతావరణం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వాతావరణం వల్ల డిహైడ్రేషన్, హీట్ క్రాంప్స్, హీట్ స్ట్రోక్ ల వంటివి చోటుచేసుకుంటాయి. హీట్ క్రాంప్స్: ఎడెర్నా వాపు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తాయి. జ్వరం 102 డిగ్రీల కంటే తక్కువగానే ఉంటుంది. రోగిలో నిసత్తువ కనిపిస్తుంది. నీరసం ఉంటుంది. కనీసం లేచి అడుగు తీసి అడుగు కూడా వేయలేరు. హీట్ ఎగ్జాషన్: ఎండ ప్రభావానికి గురైన వారిలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. అలసట ఉంటుంది. శరీరం బలహీనతకు గురవుతుంది. తల తిరుగుతుంది. భరించలేని తలనొప్పి ఇబ్బంది పెడుతుంది. ఏది తిన్నా వికారం, వాంతులవుతుంటాయి. కండరాలు తిమ్మిరి పడుతుంటాయి. విపరీతంగా చెమటలు వస్తుంటాయి. హీట్ స్ట్రోక్: ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ అంటే 104 డిగ్రీల ఫారన్ హీట్ లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో మతిమరుపు లక్షణాలు కనిపిస్తాయి. మూర్ఛ లేదా కోమ వంటివి సంభవిస్తాయి. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. సకాలంలో ఆసుపత్రికి వెళ్ళకుంటే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. పై మూడింటికి గురైనప్పుడు.. దాహం వేయకపోయినప్పటికీ తగినంత నీరు తాగాలి. ముఖ్యంగా మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం మూడున్నర వరకు బయటకు వెళ్ళకూడదు. ఎటువంటి పనీ చేయకూడదు. మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు మధ్య వంటలు చేయకూడదు. కాలినడకన బయటికి వెళ్లకూడదు. తేలికైన లేదా లేత రంగు, వదులుగా ఉన్న దుస్తులను ధరించాలి. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు కఠినమైన పనులు చేయకూడదు. ప్రయాణాలు చేసేటప్పుడు వాటర్ బాటిల్ పక్కన ఉంచుకోవాలి. ఆల్కహాల్, టీ, కాఫీలు, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలి. ఎందుకంటే ఇవి కార్బోనేటెడ్ శీతల పానీయాలు. ఇవి శరీరాన్ని త్వరగా డీహైడ్రేట్ చేస్తాయి. బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా గొడుగు తప్పక ఉపయోగించాలి. తల, మెడ, ఇతర శరీర భాగాలపై తడి వస్త్రాన్ని ఉంచుకుంటే వేడి నుంచి కొంతలో కొంత ఉపశమనం లభిస్తుంది. మజ్జిగ, నిమ్మరసం, ఇతర పండ్ల రసాలను తీసుకుంటే శరీరానికి సత్వర శక్తి లభిస్తుంది. నీరసం ఉంటుంది. కనీసం లేచి అడుగు తీసి అడుగు కూడా వేయలేరు. హీట్ ఎగ్జాషన్: ఎండ ప్రభావానికి గురైన వారిలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. అలసట ఉంటుంది. శరీరం బలహీనతకు గురవుతుంది. తల తిరుగుతుంది. భరించలేని తలనొప్పి ఇబ్బంది పెడుతుంది.



## యువతని ఉర్రూతలూగించిన

# ప్రేమికుడు మళ్లీ వస్తున్నాడు..

ఎస్.శంకర్ దర్శకత్వంలో ప్రభుదేవా హీరోగా 30ఏళ్ల క్రితం విడుదలైన 'ప్రేమికుడు' సినిమా ఓ సంచలనం. యువతని ఉర్రూతలూగించిన సినిమా ఇది. శంకర్ దర్శకత్వ ప్రౌఢి, ప్రభుదేవ డాన్సులు, నగ్మ అందచందాలు, నిర్మాత కేటీ కుంజుమన్ భారీ నిర్మాణ విలువలు అన్నింటినీ మించి ఏఆర్ రెహమాన్ స్వరాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. విశేషమేంటంటే.. మే 1న మళ్లీ 'ప్రేమికుడు' థియేటర్లలోకి రానున్నాడు. నేటి యువతని కూడా టార్గెట్ చేయనున్నాడు. రమణ, మురళీధర్ ఈ రీరిలీజ్‌కు నిర్మాతలు. మే 1న 300లకు పైగా థియేటర్‌లలో ఘనంగా 'ప్రేమికుడు'ని విడుదల చేయనున్నట్టు నిర్మాతలు తెలిపారు. బుకింగ్స్ ఓపెన్ అవ్వడంతో ప్రజలనుండి అద్భుతమైన స్పందన వస్తున్నదని, ఈ సినిమా థియేటర్ ఎక్స్‌పీరియన్స్ కోసం నేటి యువత కూడా ఎదురు చూస్తున్నదని వారు అన్నారు. ఇంకా నిర్మాత శోభారాణి కూడా మాట్లాడారు. ఎస్పీబాలసుబ్రహ్మణ్యం, గిరీశ్‌కర్నాడ్, వడివేలు, రఘువరన్ ఇందులో కీలక పాత్రలు పోషించిన విషయం తెలిసిందే.



## తలైవి ఈజ్ బ్యాక్.. అపరకాళికలా సమంత

సినిమాలు చేయకపోయినా సమంత ఫ్యాన్ ఫాలోయింగ్ ఇసుమంత కూడా తగ్గలేదు. సాంఘిక మాధ్యమాల్లో ఆమెను అనుసరించేవారి సంఖ్య లక్షల్లో ఉంటుంది. తను ఇన్‌స్టాలో ఏ పోస్ట్ పెట్టినా దానికి స్పందన అనూహ్యంగానే ఉంటుంది. సామ్ కొత్త సినిమా కోసం అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తుంటే, తనేమో తీరిగ్గా ఇన్‌స్టాలో ఫొటోలను పోస్ట్ చేస్తూ కాలం గడిపేస్తున్నది. అయితే.. తాజాగా ఆమె ఇన్‌స్టాలో ఓ ఫొటో ప్రత్యక్షమైంది. అది ఆమె తాజా సినిమా పోస్టర్. సినిమా పేరు 'మాయింటి బంగారం'. సినిమా పేరైతే సున్నితంగా ఉందిగానీ.. పోస్టర్ నిండా వయోలెన్సే కనిపిస్తున్నది. ఎర్ర చీర.. మెడలో మంగళసూత్రం.. రక్తసిక్తమైన శరీరం.. చేతిలో తుపాకీ.. చూడ్డానికి గృహిణిలా కనిపిస్తున్నది. అయితే.. ఆ రూపం చూస్తుంటే అపరకాళికలా అనిపిస్తున్నది. మరి ఈ కథేంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. విశేషమేంటంటే.. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'పై సామ్ తెరకెక్కించే సినిమా ఇదే. అయితే.. ఈ పోస్టర్‌లో సమంత తప్ప మిగతా ఏ వివరాలూ లేవు. అభిమానులు మాత్రం ఆనందంతో 'తలైవి ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్లు పెడుతున్నారు.



## ప్రియదర్శి హీరోగా రొమాంటిక్ ఎంటర్‌టైనర్


కమెడియన్‌గా మొదలై, తక్కువ సమయంలోనే హీరోగా ప్రమోట్ అయ్యాడు ప్రియదర్శి. తనను హీరోగా పెట్టి సినిమాలు తీయడానికి నిర్మాతలు ఉత్సాహం చూపుతున్నారు. తాజాగా ప్రియదర్శి చేయనున్న కొత్త సినిమాకు చెందిన ప్రకటన ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి జాన్వీ నారంగ్ నిర్మాత. సునీల్ నారంగ్, భరత్ నారంగ్, ఎస్‌వీసీఎల్‌ఎల్‌పీ, రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా కలిసి సగర్వంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తుండటం విశేషం. సరికొత్త కాన్సెప్ట్‌తో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇదని, ఇందులో ప్రియదర్శి విభిన్నమైన పాత్రను పోషించనున్నారని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని, త్వరలోనే ప్రీప్రొడక్షన్ పనులు ప్రారంభిస్తామని, వచ్చే ఏడాది జనవరిలో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందని మేకర్స్ తెలిపారు.

## అరణ్మనై 4 ప్రమోషన్స్ టైం..

హారర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న తాజా తమిళ చిత్రం అరణ్మనై 4. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ సి స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తోన్న ఈ మూవీ తెలుగులో బాక్ (BAAK) టైటిల్‌తో రిలీజ్ కానుంది. ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో మే 3న విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో అరణ్మనై 4 టీం ప్రమోషన్స్‌లో బిజీగా మారిపోయింది. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఇటీవలే లాంఛ్ చేసిన రాశీఖన్నా, తమన్నా కలర్‌ఫుల్ సాంగ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇవాళ హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్ గార్డెన్‌లో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్‌లో ట్రైలర్ లాంఛ్ చేయనున్నారు. ఈ సందర్భంగా మిల్కీ బ్యూటీ, రాశీఖన్నా హాట్ డ్రెస్సుల్లో మెస్మరైజ్ చేస్తూ పలు ఛానళ్లకు ఇంటర్వ్యూ ఇస్తున్నారు. ఈ స్టిల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. అరణ్మనై ఫ్రాంఛైజీలో వస్తోన్న ఈ చిత్రంలో తమన్నా, రాశీఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే సుందర్ సి, తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్లను లాంఛ్ చేసి తెలుగు ప్రమోషన్స్ మొదలుపెట్టారని తెలిసిందే. తమన్నా సంప్రదాయ చీరకట్టులో చేతిలో హారతి పట్టుకొని ఉన్న శివాని లుక్ ఆకట్టుకుంది. ఇక సుందర్ సి ఇందులో శివశంకర్‌గా కనిపించబోతున్నాడు. స్పైన్ ఛిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఎంటర్‌టైనింగ్‌గా సాగనున్నట్టు ఇప్పటివరకు రిలీజ్ చేసిన పోస్టర్లు చెబుతున్నాయి. ఈ మూవీలో వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి, ఢిల్లీ గణేశ్, కోవై సరళ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. హిప్ హాప్ తమిళా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని Avni Cinemax, Benzz Media సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.




# నగరాల్లో ఆస్తుల విలువ రెట్టింపు ఆ కారణాల వల్లే ధరల జాతర షురూ



మెట్రోపాలిటన్ నగరాల్లో ఆర్థిక కార్యకలాపాలు, సాంస్కృతిక వైవిధ్యం, డైనమిక్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లకు కేంద్రాలుగా పని చేస్తాయి. ఈ నగరాలకు సంబంధించి అధిక జీవన వ్యయం, ప్రత్యేకించి మెట్రోయేతర ప్రాంతాలతో పోలిస్తే గృహాల ధరలలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ప్రీమియం పట్టణ సౌలభ్యం, సౌకర్యాలకు యాక్సెసిబిలిటీ, మెరుగైన అవకాశాల వాగ్దానాలపై ఉంచిన స్వాభావిక విలువను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంటుంది. మెట్రోపాలిటన్ నగరాల్లో ఆర్థిక కార్యకలాపాలు, సాంస్కృతిక వైవిధ్యం, డైనమిక్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లకు కేంద్రాలుగా పని చేస్తాయి. ఈ నగరాలకు సంబంధించి అధిక జీవన వ్యయం, ప్రత్యేకించి మెట్రోయేతర ప్రాంతాలతో పోలిస్తే గృహాల ధరలలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ప్రీమియం పట్టణ సౌలభ్యం, సౌకర్యాలకు యాక్సెసిబిలిటీ, మెరుగైన అవకాశాల వాగ్దానాలపై ఉంచిన స్వాభావిక విలువను ప్రతిబింబిస్తుంది. భారతీయ మెట్రో నగరాల్లో గృహాల ధరలను ప్రభావితం చేసే కారకాలపై మా అవగాహనను విస్తరించడం భావి కొనుగోలుదారులకు, అనుభవజ్ఞులైన పెట్టుబడిదారులకు అవసరం. ఈ నేపథ్యంలో మెట్రో నగరాల్లో ధరల పెరుగుదల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మెట్రో కారిడార్లు మెట్రో కారిడార్ల అభివృద్ధి, విస్తరణ భారతీయ మెట్రో నగరాల్లో గృహాల ధరలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా కనెక్టివిటీని సులభతరం చేయడమే కాకుండా మెట్రో కారిడార్‌ల వెంబడి ఉన్న ప్రాంతాలు కీలకమైన వాణిజ్య కేంద్రాలు, ఉపాధి కేంద్రాలు, విద్యాసంస్థలు, వినోద సౌకర్యాలకు అనువుగా ఉండడంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అలాగే భవిష్యత్ మెట్రో విస్తరణల అంచనా తరచుగా పక్కనే ఉన్న ప్రాంతాల్లో ముందస్తు పెట్టుబడులను ప్రేరేపిస్తుంది. అందువల్ల భూమి ధరలు విపరీతంగా పెరుగుతాయి. మెట్రో కారిడార్ అభివృద్ధికి సంబంధించిన అధ్యయనాలు మెట్రో స్టేషన్‌లకు సామీప్యత మరియు ప్రాపర్టీ అప్రిసియేషన్ రేట్ల మధ్య సానుకూల సంబంధాన్ని సూచిస్తున్నాయి.

# ఉద్యోగుల్లో 'డ్రై ప్రమోషన్' అంటే ఏమిటి?

ఏప్రిల్ నెల ముగియడానికి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. సాధారణంగా ఉద్యోగస్తులు ఈ నెల కోసం చాలా వేచి ఉంటారు. ఎందుకంటే వారి జీతం కూడా పెరుగుతుందని ఆశిస్తుంటారు. మదింపు ఫారమ్‌ల నింపడం తప్పనిసరిగా మీ కార్యాలయంలో కూడా ప్రారంభించబడి ఉండాలి. ప్రమోషన్, ఇంక్రిమెంట్, అప్రైజల్, రోల్ చేంజ్ లాంటి పదాలు ఈ రోజుల్లో ప్రతి ఆఫీసులో వినిపిస్తున్నాయి. అయితే ఈ మదింపు సమయంలోనే ఉద్యోగుల్లో ఓ వింత భయం మొదలైంది. ఆ భయం 'డ్రై ప్రమోషన్', ఈ డ్రై ప్రమోషన్ ఏమిటో తెలుసుకుందాం. ఈ రోజుల్లో ఉద్యోగులు జాబ్ మార్కెట్‌లో ప్రమోషన్ గురించి ఆసక్తిగా ఉన్నారు. దీనికి కారణం ఈరోజుల్లో డ్రై ప్రమోషన్ అనే ట్రెండ్ మొదలైంది. వాస్తవానికి, డ్రై ప్రమోషన్ అనేది ఉద్యోగి తన పోస్ట్ లేదా హోదాను పెంచడం ద్వారా బహుమతి పొందే పరిస్థితి. అయితే దీనితో జీతం పెరగదు ఉంటుంది. దీని కారణంగా మీ పోస్ట్ మారుతుంది. మీకు ప్రమోషన్ వస్తుంది. పని లక్ష్యాలు కూడా మారుతాయి. కార్యాలయ బాధ్యతలు కూడా పెరుగుతాయి. కానీ డబ్బు పరంగా అది తదనుగుణంగా జరగదు. ప్రణాళికా సలహా సంస్థ పెర్ల్ మేయర్ ప్రకారం, కంపెనీలు తమ ప్రతిభను తక్కువ బడ్జెట్‌లో నిర్వహించడం వల్ల డ్రై ప్రమోషన్ పరిస్థితి ఈ రోజుల్లో సర్వసాధారణంగా మారింది. డేటా ప్రకారం.. ఈ సంవత్సరం 13 శాతం సంస్థలు తమ ఉద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఉద్యోగులకు ప్రమోషన్లు, ప్రోత్సహకాలు, రివార్డ్‌లు ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం.. ఈ సంఖ్య 2018 సంవత్సరంలో 8 శాతం ఉండేది. ఇది ఇప్పుడు 13 శాతానికి చేరింది. చాలా మంది ఉద్యోగులకు,



డ్రై ప్రమోషన్ చాలా నిరాశపరిచింది. రిట్రెంచ్‌మెంట్ కారణంగా వ్యక్తులు, ఉద్యోగులను తగ్గించే భయం కారణంగా, కంపెనీలు పోస్ట్‌లను మార్చడానికి ఎంచుకుంటాయి.

## మారుతీకి విక్రయాల జోష్!




**న్యూఢిల్లీ :** జనవరి-మార్చి త్రైమాసికంలో మారుతీ సుజుకీ ఇండియా నికర లాభం 47.8 శాతం పెరిగి రూ.3,877.70 కోట్లుగా నమోదైంది. కిందటేడాది ఇదే సమయంలో నికర లాభం రూ.2,623.60 కోట్లుగా ఉంది. అధిక విక్రయాలు, కమొడిటీ ధరల సానుకూలతలు, వ్యయ నియంత్రణ చర్యలు లాంటివి లాభంలో వృద్ధికి దోహదం చేశాయని కంపెనీ తెలిపింది. 2023-24లో మారుతీ తొలిసారిగా 20 లక్షల వాహనాల వార్షిక విక్రయాలను నమోదు చేసింది. అలాగే పూర్తి ఆర్థిక సంవత్సరానికి నికర లాభం రూ.13,209.40 కోట్లకు చేరగా.. 2022-23లోని రూ.8,049.20 కోట్లతో పోలిస్తే 64 శాతం పెరిగింది. వరుసగా మూడో సంవత్సరం కూడా అగ్రగామి ఎగుమతిదారుగా మారుతీ నిలిచింది. 2023-24లో కంపెనీ మొత్తం వాహన విక్రయాలు 8.6 శాతం పెరిగి 21,35,323 వాహనాలుగా నమోదయ్యాయి. ఇందులో దేశీయ విక్రయాలు 18,52,256 వాహనాలు కాగా.. ఎగుమతులు 2,83,067 వాహనాలుగా ఉన్నాయి. 2023-24లో నికర విక్రయాలు రూ.1,34,937.80 కోట్లుగా నమోదయ్యాయి. 2022-23లోని రూ.1,12,500.80 కోట్లతో పోలిస్తే 19.9 శాతం పెరిగాయి. జనవరి- మార్చి విషయానికొస్తే... మారుతీ మొత్తం విక్రయాలు 13.4 శాతం పెరిగి 5,84,031 వాహనాలకు చేరాయి. దేశీయ విక్రయాలు 5,05,291 వాహనాలుగా నమోదయ్యాయి. ఎగుమతులు 78,740 వాహనాలు కాగా.. ఏడాదిక్రితం ఇదే త్రైమాసికంలో ఎగుమతి చేసిన 64,719 వాహనాలతో పోలిస్తే 21.7 శాతం పెరిగాయి. నికర విక్రయాలు రూ.30,821.80 కోట్ల నుంచి రూ.36,697.50 కోట్లకు పెరిగాయి. రూ.5 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.125 (2500%) డివిడెండును డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది. కంపెనీ చరిత్రలో ఇదే అత్యధికం కావడం విశేషం.

## ఈ కియా కారు జెట్ స్పీడ్‌లో దూసుకుపోతుందిగా..!




దక్షిణ కొరియాకు చెందిన కార్ల తయారీ సంస్థ కియా ఇండియాకు చెందిన ప్రముఖ కారు సోనెట్ విక్రయాల పరంగా రికార్డు సృష్టించింది. సోనెట్ 44 నెలల్లోపు 4 లక్షల విక్రయాల మార్కును అధిగమించి ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించిందని కార్ల తయారీ సంస్థ ప్రకటించింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ అమ్మకాల గణాంకాలలో దేశీయ, విదేశీ మార్కెట్లు ఉన్నాయి. దేశీయంగా 3,17,754 యూనిట్లు విక్రయించగా.. 85,814 యూనిట్లు ఎగుమతి కాగా, మొత్తం అమ్మకాలలో సోనెట్ వాటా 33.3 శాతం. కంపెనీ కియా సోనెట్ ఫేస్‌లిఫ్ట్‌ను జనవరి 2024లో భారతదేశంలో ప్రారంభించింది. కియా ఇండియా అందించిన సమాచారం ప్రకారం.. ప్రారంభించిన 44 నెలల్లో 63 శాతం కంటే ఎక్కువ మంది వినియోగదారులు సన్‌రూఫ్‌తో కూడిన సోనెట్ వేరియంట్‌ను ఇష్టపడుతున్నారు. సోనెట్ 1.5-లీటర్ డీజిల్ ఇంజన్ దాని కస్టమర్లలో 37 శాతం మంది ఇష్టపడుతున్నారు.

# బలవంతం చేస్తే భారత్ నుంచి వెళ్లిపోతాం....! ఢిల్లీ హైకోర్టుతో వాట్సాప్...!




మెటా యాజమాన్యంలో మెసేసింగ్ యాప్ వాట్సాప్, కేంద్ర ప్రభుత్వానికి మధ్య చాలాకాలంగా యుద్ధమే జరుగుతున్నది. ప్రస్తుతం ఈ పోరు తుది దశకు చేరుకున్నది. మెసేజ్‌ల ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ విషయంలో బలవంతం చేస్తే భారత్‌ను వీడాల్సి వస్తుందని ఢిల్లీ హైకోర్టుకు స్పష్టం చేసింది. కేంద్రం తీసుకువచ్చిన 2021 నాటి ఐటీ నిబంధనలు సవాల్ చేస్తూ వాట్సాప్, మెటా కంపెనీలు గతంలో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆయా పిటిషన్లపై గురువారం ఢిల్లీ కోర్టు విచారణ జరిపింది. ఐటీ నిబంధనల ప్రకారం.. ప్రభుత్వం కోరిన సమయంలో సందేశాల ఎన్‌క్రిప్షన్ తొలగించి సమాచార మూలాలు బహిర్గతం చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్రం ఐటీ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) పేరిట మార్గదర్శకాలను జారీ చేసింది. ఏదైనా మెసేజ్ వాట్సాప్‌లో ఎక్కడి వచ్చింది.. ఎవరు ఎవరికి పంపారనే వివరాలు ప్రభుత్వం అడిగిన సమయంలో ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ కుదరదని మెటా కంపెనీలు స్పష్టం చేశాయి. ప్రభుత్వం ఏ సమాచారం కోరుతుందో ముందుగానే తెలియదని.. కోరిన సమయంలో డీక్రిప్ట్ యడానికి కోట్లాది సందేశాలను ఏళ్ల తరబడిగా స్టోర్ చేయాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపింది. ఈ విషయమై వాదులు, ప్రతివాదుల మధ్య చర్చలు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది.

## బలవంతం చేస్తే వాట్సాప్ సేవలు బంద్..! ఢిలీ హైకోరుకు మెటా వెలడి



**న్యూఢిల్లీ :** వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించలేమని వాట్సాప్ యాప్ మాతృసంస్థ మెటా స్పష్టం చేసింది. మోడీ సర్కార్ 2021లో తీసుకువచ్చిన ఐటి నిబంధనలను సవాల్ చేస్తూ వాట్సాప్, మెటా కంపెనీలు గతంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఆయా పిటిషన్లపై గురువారం ఢిల్లీ కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరీపై మెటా ధీటుగా సమాధానం చెప్పింది. మెసేజ్‌ల ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ విషయంలో బలవంతం చేస్తే భారత్‌ను వీడాల్సి వస్తుందని స్పష్టం చేసింది. వినియోగదారుల సమాచారానికి గోప్యత లేకుండా కేంద్ర ఐటి శాఖ ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ పేరిట మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపింది. కొత్త ఐటి నిబంధనలు-2021లోని 4(2) సెక్షన్ ప్రకారం.. సోషల్ మీడియాలో ఏదైనా మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది.. ఎవరు ఎవరికి పంపారనే వివరాలు ప్రభుత్వం అడిగిన సమయంలో ఇవ్వాల్సి ఉంటుంది. భారత ప్రభుత్వ వైఖరిని వాట్సాప్ కంపెనీ సవాలు చేస్తోంది. ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ కుదరదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఏ సమాచారం కోరుతుందో ముందుగానే తెలియదని.. కోరిన సమయంలో డీక్రిప్ట్ చేయడానికి కోట్లాది సందేశాలను ఏళ్ల తరబడిగా భద్రపర్చాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపింది. "ఈ 4(2) సెక్షన్ నిబంధన వ్యక్తుల గోప్యతకు వ్యతిరేకం. రాజ్యాంగ విరుద్ధం. సామాజిక మాధ్యమ సంస్థలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే దీన్ని ప్రవేశపెట్టారు. దీని వల్ల మేం కోట్లాది మెసేజ్‌లను కొన్నేళ్ల పాటు భద్రపర్చాల్సి ఉంటుంది. ఇలాంటి నిబంధన ప్రపంచంలో ఎక్కడా లేదు" అని వాట్సప్ తరఫు న్యాయవాదులు వాదించారు. ప్రస్తుతం ఇలాంటి చట్టం మరే దేశంలోనైనా అమలులో ఉందా? అన్న ప్రశ్నకు బ్రెజిల్ లాంటి దేశాల్లో సైతం ఈ రూల్స్ లేవని మెటా తరఫున న్యాయవాదులు తెలిపారు. ఎన్‌క్రిప్షన్ ఫీచర్ విషయంలో రాజీ పడితే భారత రాజ్యాంగం ప్రకారం వినియోగదారుల గోప్యతా హక్కులను ఉల్లంఘించినట్లు అవుతుందని వాధించింది. గోప్యత అనేది ప్రాథమిక హక్కు అని వాట్సాప్ నమ్ముతుందని, బలమైన ఎన్‌క్రిప్షన్ స్టాండర్డ్స్‌తో ఆ హక్కులను కాపాడటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపింది. వాట్సాప్ ఇతర దేశాలలో కూడా ఇలాంటి డిమాండ్లను ఎదుర్కొంది. మెసేజ్‌ల ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ విషయంలో బలవంతం చేస్తే భారత్‌ను వీడాల్సి వస్తుందని స్పష్టం చేసింది. వినియోగదారుల సమాచారానికి గోప్యత లేకుండా కేంద్ర ఐటి శాఖ ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ పేరిట మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపింది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడితో మీరే కోటీశ్వరులు.. ఆ ఫార్ములా పాటించడం మస్ట్




ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్ ప్రారంభ, అనుభవజ్ఞులైన పెట్టుబడిదారులకు సమతుల్య విధానాన్ని అందిస్తుంది. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారులకు అనేక కీలక ప్రయోజనాలను అందిస్తాయి. మ్యూచువల్ ఫండ్స్ తక్షణ వైవిధ్యతను అందిస్తాయి. పెట్టుబడిదారుడి డబ్బు అనేక సెక్యూరిటీలలో వ్యాపించి, మొత్తం రిస్క్ ఎక్స్‌పోజర్‌ను తగ్గిస్తుంది. ఇవి అనేక వనరులను కలిగి ఉన్న అనుభవజ్ఞులైన నిపుణులు నిర్వహిస్తారు. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం అనేది మీ డబ్బును పెంచుకోవడానికి ఒక తెలివైన మార్గంగా పరిగణించాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్ ప్రారంభ, అనుభవజ్ఞులైన పెట్టుబడిదారులకు సమతుల్య విధానాన్ని అందిస్తుంది. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారులకు అనేక కీలక ప్రయోజనాలను అందిస్తాయి. మ్యూచువల్ ఫండ్స్ తక్షణ వైవిధ్యతను అందిస్తాయి. పెట్టుబడిదారుడి డబ్బు అనేక సెక్యూరిటీలలో వ్యాపించి, మొత్తం రిస్క్ ఎక్స్‌పోజర్‌ను తగ్గిస్తుంది. ఇవి అనేక వనరులను కలిగి ఉన్న అనుభవజ్ఞులైన నిపుణులు నిర్వహిస్తారు. అలాగే పెట్టుబడిదారులు తమ ఫండ్ షేర్లను ప్రస్తుత నికర ఆస్తి విలువ (%హీూ%) వద్ద సులభంగా కొనుగోలు చేయవచ్చు లేదా విక్రయించవచ్చు, ఇది ప్రతి ట్రేడింగ్ రోజు చివరిలో నిర్ణయిస్తారు.

# రూ.2లక్షల రుణమాఫీ పేరుతో మరో కొత్త మోసం: రఘునందన్




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ పేరుతో మరో కొత్త మోసం చేస్తుందని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ అన్నారు. దుబ్బాకలో రైతు సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ%౯%.. కలెక్టర్ గా మాట్లాడిన మాటలు.. వరి వేస్తే ఉరి అని బెదిరించిన వ్యక్తి నేడు మీ ముందుకు వస్తున్నాడన్నారు.. ఇది రైతుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి అన్నారు. అసెంబ్లీలో మోసపోయి గోసపడుతున్నాం, ఎంపీగా ప్రభాకర్ రెడ్డి ఏనాడు పార్లమెంట్ లో ఒక్కరోజు కూడా మాట్లాడలేదన్నారు. గెలిచాక ప్రజలను పట్టించుకోలేదు, పైసలు పంచి గెలుద్దామనే కుట్రలకు తెరతీశారన్నారు. దుబ్బాక ప్రజలు చివర్లో ఆగం కావద్దు, గోస పడొద్దు.. ఎవరికి కష్టం వచ్చినా అందుబాటులో ఉండని వ్యక్తి ప్రభాకర్ రెడ్డి, సమస్యలపై స్పందించిన పాపాన పోలేదన్నారు. కారుకు ఓటు వేసినా లాభం లేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద 2500 వచ్చాయా, రైతుబంధు ఊసే లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు డిసెంబర్ 9న రైతు రుణమాపి అని తప్పించుకున్నోళ్లు.. మళ్ళీ ఆగస్ట్ 15 అంటూ కొత్త నాటకం ఆడుతున్నారన్నారు వేయి అబద్దాలు ఆడి అయినా అవసరం వెళ్లదీసుకునే నైజం కాంగ్రెస్ దన్నారు. యూరియా కష్టాలు తీర్చిన వ్యక్తి నరేంద్రమోడీ అన్నారు. కారు పని ఖతమైపోయిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మొండి చేయి భాస్మాసుర హస్తం చేతిలో మరోసారి మోసపోవద్దు, దేశం కోసం, దేశ రైతుల అభివృద్ధి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా ఆయా జిల్లాల అధ్యక్షులు సత్తు తిరుమల రెడ్డి, సత్యనారాయణ, రాజేందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చింత సంతోష్, ఎస్ఎన్ చారి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల రిక్రూట్‌మెంట్ కేసు...

# బెంగాల్ సర్కారుకు ఊరట

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ కేసులో కొల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. దీనితో రాష్ట్రంలోని మమత బెనర్జీ నాయకత్వపు టిఎంసి ప్రభుత్వానికి ఊరట దక్కింది. బెంగాల్‌లో ఉపాధ్యాయ నియామకాల విషయంలో ప్రభుత్వ అధికారుల పాత్రపై విచారణ జరగాలని, 2016 నాటి నియామకాల ప్రక్రియ చెల్లనేరదని హైకోర్టు ఇటీవలే సంచలనాత్మక తీర్పు వెలువరించింది. దీనికి వ్యతిరేకంగా మమత ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రస్తుతానికి హైకోర్టు ఆదేశాలపై స్టే ఇస్తున్నట్లు ప్రకటించిన అత్యున్నత ధర్మాసనం కేసు తదుపరి విచారణను మే 6వ తేదీకి వాయిదా వేసింది. టీచర్స్ రిక్రూట్‌మెంట్ల వ్యవహారంపై సిబై దర్యాప్తునకు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే వర్తిస్తుందని సుప్రీంకోర్టు తెలిపింది. టీచర్ల నియామకం చెల్లనేరదని హైకోర్టు పేర్కొనడం, మొత్తం ప్రక్రియకు గండికొట్టడం దారుణం, ఏకపక్ష విషయం అని బెంగాల్ ప్రభుత్వం తరఫున న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదించారు. కొన్ని అక్రమాలు జరిగి ఉండవచ్చు, అయితే మొత్తం నియామకాలను రద్దు చేసే విధంగా ఆదేశాలు వెలువరించడం వల్ల తలెత్తే పరిణామాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకున్నట్లుగా లేదని మమత ప్రభుత్వం తెలియచేసుకుంది. ఉన్నట్లుండి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని పక్కకు పెట్టడం, ప్రభుత్వానికి సరైన ప్రత్యామ్నాయ చర్యలకు అవకాశం ఇవ్వకుండానే తీర్పు వెలువరించడం వల్ల విద్యారంగానికి ముప్పు ఏర్పడుతోందని ప్రభుత్వం తెలిపింది. విద్యావ్యవస్థ గురించి పట్టించుకోవల్సిన బాధ్యత అందరికీ ఉందని మమత సర్కారు పేర్కొంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లలో దాదాపుగా 24,650 ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించింది.




2016లో జరిగిన ఈ పరీక్షలకు దాదాపు 23 లక్షల మంది హాజరయ్యారు. ఈ క్రమంలో పరీక్షల తరువాత 25వేల మందికి నియామకాల ఉత్తర్వులు వెలువరించారు. వీరు అప్పటి నుంచి ఉద్యోగాలలో ఉన్నారు. అయితే అధికార టిఎంసి నేతలు అధికారుల ప్రమేయంతో ఈ టీచర్ల, ఇతరత్రా పోస్టుల భర్తీకి భారీ స్థాయిలో ముడుపులు తీసుకున్నారని, ఈ క్రమంలో వారి వారికే ఉద్యోగాలు వచ్చాయని ఆరోపణలు వెలువడ్డాయి. హైకోర్టు వరకూ వెళ్లిన కేసు విచారణల క్రమంలో నియామకాలకు బ్రేక్ వేస్తూ తీర్పు వెలువడింది.

# సారు దిగొచ్చిండు....


సారు దిగొచ్చిండు... అవును నిజం కేసీఆర్ సారు దిగొచ్చిండు... తెలంగాణ సాధన ఆ అనంతరం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు ముఖ్యమంత్రి గా కొనసాగి అధికారంలో ఉండి ప్రజలకు దూరం అయ్యాడు, ప్రజలను పట్టించుకోకుండా తన పామ్ హౌస్ కే పరిమితం అయ్యాడని ప్రతిపక్షాలచేత నిత్యం విమర్శలకు గురైన కేసీఆర్ ఇప్పుడు తన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నట్లు కనపడుతుంది. అధికారం కోల్పోయి ప్రగతి భవన్ కు దూరమయి... కనీసం తన సెక్యూరిటీ కి కూడా చెప్పకుండా పామ్ హౌస్ కు వెళ్లిపోయిన గులాబీ అధినేత మళ్ళీ ఉద్యమ కేసీఆర్ పాత కేసీఆర్ లాగా జనానికి దగ్గర కావాలని చూస్తున్నారు. అందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రోడ్ షో లతో సుడిగాలి పర్యటన లు చేస్తున్నారు. నెమ్మదిగా, నింపాదిగా బస్సు యాత్ర చేపడుతు ఆయా నియోజకవర్గాల ప్రజలను, నాయకులను పలకరిస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం బస్సు యాత్రలో ఖమ్మం వెళ్తున్న గులాబీ బాస్ కేసీఆర్ ఖమ్మంకు వెళ్ళే దారిలో తొర్రూరు, ఎల్లంపేట స్టేజ్ తండాలో ఒక హొటల్ వద్ద ఆగి.. ప్రజలతో



ముచ్చటించి పాత కేసీఆర్ మళ్ళీ వచ్చాడు అనిపించాడు... కేసీఆర్ .మాట ముచ్చట తో సంతోషం వ్యక్తం చేసిన అక్కడి జనం అవును కేసీఆర్ సార్ దిగొచ్చిండు... అనుకున్నారు.

# ఏపీ, తెలంగాణలో భానుడి భగభగ

హైదరాబాద్: ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు రాయలసీమ, తెలంగాణ జిల్లాల్లో రికార్డు అయ్యాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ రెండ్ వార్నింగ్ ఇచ్చింది. రానున్న మూడు రోజుల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తీవ్రమైన ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది.



మీరు ఇళ్ల నుంచి బయటికి వెళ్తున్నారా? బీ కేర్‌ఫుల్!. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి కాలు బయటపెట్టకండి. ఎందుకంటే, తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ రెడ్ వార్నింగ్ ఇచ్చింది. మరో 3 రోజులపాటు ఎండలు మండిపోతున్నాయని హెచ్చరించింది ఐఎండీ.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ వేడికి జనాలు ఒక్కరి బిక్కిరి అవుతున్నారు. ఏప్రిల్ నెల నుంచి కొన్ని జిల్లాల్లో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తీవ్రమైన ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది.

**8 జిల్లాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు..**

దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. శుక్రవారం దాదాపు 8 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటింది. గత పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారంలో ఒకేసారి ఇన్ని కేంద్రాల్లో ఈస్థాయి ఎండలు చూడటం ఇదే తొలిసారి. 45 డిగ్రీలు దాటిన కరీంనగర్, ములుగు, నల్గొండ, జగిత్యాల, యాదాద్రి, వరంగల్, వనపర్తి జిల్లాలకు వాతావరణశాఖ అధికారులు రెడ్ వార్నింగ్ జారీ చేశారు. తెలంగాణలో మరో మూడు రోజులపాటు ఎండలు మండిపోనున్నాయి. వృద్దులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. వీలయినంతవరకూ ఓర్ఎస్, చలువ చేసే ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

**ఏపీలోనూ మాడు పగులుతోంది..**

ఏపీలోనూ భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతోంది. ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పులతో జనం అల్లాడిపోతున్నారు. ఇవాళ 58 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 148 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఏపీలోని 8 జిల్లాలోని 61 మండలాల్లో వాతావరణ శాఖ అలర్ట్ ప్రకటించింది.

**శ్రీకాకుళంలో తీవ్ర వడగాల్పులు**

ఇక నిన్న ఏపీలోని నంద్యాలజిల్లా చాగలమర్రిలో 45.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. తిరుపతిజిల్లా రేణిగుంటలో 45.7, కడపజిల్లా ఖాజీపేట, పార్వతీపురంమన్యం జిల్లా సాలూరులో 45.7, విజయనగరంజిల్లా గజపతినగరం, కర్నూలుజిల్లా కోడుమూరులో 44.8, అనంతపురంజిల్లా తాడిపత్రిలో 44.4, పల్నాడుజిల్లా మాచెర్లలో 44.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని విపత్తుల సంస్థ అధికారులు సూచించారు. వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# కేజ్రీవాల్ వ్యవహారంపై ఢిల్లీ హైకోర్టు ప్రశ్నలు

న్యూఢిల్లీ: మద్యం స్కామ్ కేసులో అరెస్టు అయి జైలుకు వెళ్లినా సిఎంగా కొనసాగడం కేజ్రీవాల్ వ్యక్తిగతం కావచ్చు. అయితే మరి వేలాది మంది ఢిల్లీ సర్కారు బడుల విద్యార్థుల పుస్తకాలు, డ్రెస్సులు, ఏకంగా వారి విద్యా హక్కు సంగతి ఏమిటీ? అని ఢిల్లీ హైకోర్టు సోమవారం ప్రశ్నించింది. ఆయన పదవిలో ఉంటూ జైలులో గడపాల్సి రావడం వల్ల విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతినాలా? వారి చదువుకునే ప్రాథమిక హక్కు విచ్ఛిన్నం కావల్సిందేనా అని హైకోర్టు నిలదీసింది.




కేజ్రీవాల్ జైలులో ఉండటం వల్ల విద్యార్థులకు అందాల్సిన పుస్తకాలు, డ్రస్సుల విషయంలో తామేమీ నిర్ణయం తీసుకోలేకపోతున్నామనే ఢిల్లీ ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వ అధికార యంత్రాంగం వాదనపై యాక్టింగ్ చీఫ్ జస్టిస్ మన్మోహన్ , జస్టిస్ మన్మీత్ పిఎస్ అరోరాతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఢిల్లీ మున్సిపల్ 'ఎంసిడి) స్కూళ్లలోని విద్యార్థులకు సంకట స్థితి ఎందుకు అని చురకలు పెట్టింది.

ఆయన సిఎంగా ఉండనివ్వండి, దీనిపై తాము స్పందించదల్చుకోలేదని, పిల్లలకు అవసరమైన వాటి గురించే తమకు సరైన స్పందన కావాలని తెలిపారు. సిఎం పదవి కేవలం లాంఛనప్రాయం కాదని, కేవలం దేశ రాజధాని ఢిల్లీ ఒక్కటే కాదు, ఏ రాష్ట్రం సిఎం అయినా తన కార్యాలయం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందించాల్సి ఉంటుంది. అధికారులను అప్రమత్తం చేయడం అవసరం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించవచ్చు లేదా తక్షణ రీతిలో ప్రభుత్వం నుంచి సాయం అందడం కానివ్వండి , ప్రజల సాధకబాధకాలను పట్టించుకోవల్సి ఉంటుందని, మరి ఢిల్లీ సిఎం విషయంలో ఏమి జరుగుతోంది? ప్రజల సమస్యలు ఆయన జైలుకు వెళ్లడం వల్ల ఏ దుర్గతిలో ఉందనేది కీలకం అని ధర్మాసనం తెలిపింది.

# ఒక్కరు కాదు..ఇద్దరు!

## ఒక్క నియోజకవర్గానికి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు



ఏదైనా నియోజకవర్గానికి ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా ఒక్కరే ఉంటారు. ఆ నియోజకవర్గం మొత్తానికి ఆ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తారు. కానీ ఒక లోక్?సభ స్థానానికి ఇద్దరు.. ముగ్గురు ఎంపీలు కూడా ఉంటారని ఎవరైనా అంటే.. వారికి పాలిటిక్స్ పై బొత్తిగా అవగాహన లేదనుకుంటారు. కానీ ఒకప్పుడు ఒక్క నియోజక వర్గానికి ఒకేసారి ఇద్దరు, ముగ్గురు ఎంపీలు కూడా ఉండేవారు. 1961లో రద్దయ్యే దాకా ఇది కొనసాగింది.

**రిజర్వేషన్ లొల్లి..**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ పరిస్థితులు చాలా సంక్లిష్టంగా ఉండేవి. సామాజిక వర్గాల వారీ పరిస్థితులపై తీవ్ర చర్చ కొనసాగేది. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలను వారికే రిజర్వ్ చేయాలన్న డిమాండ్లు వచ్చాయి. అయితే అప్పటికే రాజకీయాల్లో ముందంజలో ఉన్న అగ్రవర్ణాలు మొదట్లో దీనికి ఒప్పుకోలేదు. దీంతో అలాంటి నియోజకవర్గాల్లో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ.. కలిపి ఇద్దరు ఎంపీలు ఉండేలా ఏర్పాటు చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ముగ్గురు ఎంపీలూ కూడా ఉండే పరిస్థితి ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన తొలి రెండు సాధారణ ఎన్నికల్లో ఇది కొనసాగింది.

**తొలి ఎన్నికల్లో...**

మొట్టమొదటి ఎన్నికల సమయంలో లోక్సభలో 400 స్థానాలున్నాయి. వీటిలో 314 స్థానాలకు ఒక్క ఎంపీ ఉండగా, 86 నియోజకవర్గాలకు ఒక జనరల్, మరొక షెడ్యూల్ కులాల ప్రతినిధి చొప్పున ఇద్దరేసి ఎంపీలు ఎన్నికయ్యారు. ఇలా ఇద్దరు ఎంపీలున్న నియోజకవర్గాలు యూపీలో 17, నాటి మద్రాసు రాష్ట్రంలో 13, బిహార్లో 11, బాంబేలో 8 ఉన్నాయి. పశ్చిమబెంగాల్లోని నార్త్ బెంగాల్ నియోజకవర్గానికయితే ఏకంగా ముగ్గురు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు! 1957లో.. సీట్ల పునరివభజన అనంతరం 1957 సార్వత్రిక ఎన్నికల్లో 494 లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో ఇద్దరు ఎంపీల స్థానాలు 57కు తగ్గాయి.

**రెండో ఎన్నికలో తగ్గిన సంఖ్య**

రెండో ఎన్నిక జరిగిన 1957లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు పార్లమెంటు స్థానాల సంఖ్య 400 నుండి 494కి పెరిగింది. 1957 నాటికి ద్విసభ్య ఎంపీల నియోజకవర్గాల సంఖ్య తగ్గింది. ఎందుకంటే 1952లో ద్విసభ్య నియోజకవర్గాల్లో కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అందుకనే సమస్యలు తలెత్తిన నియోజకవర్గాలను సింగిల్ ఎంపీ నియోజకవర్గంగా మార్చారు. వీటిలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్లో 18, ఆంధ్రప్రదేశ్ లో 8, బిహార్లో 8, పశ్చిమబెంగాల్లో 8, బాంబేలో 8, మద్రాసులో 7 స్థానాలకు ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు. ఆ ఐదేళ్ళ కాలంలో కూడా మరికొన్ని తలనొప్పులు ఎదురయ్యాయి. దాంతో ప్రభుత్వంలోని పెద్దలు, మేధావులు కూర్చుని మాట్లాడుకుని తర్వాత ఎన్నికల నుండి ఒక నియోజకవర్గానికి ఒక ఎంపీనే ఉండాలని నిర్ణయించారు. ద్విసభ ఎంపీల విధానాన్ని అప్పటికప్పుడే రద్దుచేశారు. అందుకనే 1961లో జరిగిన ఎన్నికల నుండి ఒక స్థానానికి ఒక ఎంపీ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1952, 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజకవర్గాలకు ఇద్దరేసి ఎంపీలుండేవారు. రెండు సార్వత్రిక ఎన్నికల్లో కలిపి 11 నియోజకవర్గాలకు ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించారు. పార్వతీపురం, విశాఖపట్నం, కాకినాడు. రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, నల్గొండ, మహబూబ్ నగర్, కరీంనగర్ ఎంపీ నియోజకవర్గాల్లో ఇద్దరేసి ఎంపీలుండేవారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com